

## ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

### - పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**గంభీరావుపేట, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)**

మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సోమవారం భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె కవితశ్రీనివాస్ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

మిగతా 2 లో

ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

మంగళవారం 08 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:21

# వెయిటింగ్ యూరియా యాప్ తో తప్పని తిప్పలు..




**- సెకన్లలోనే స్లాట్ బుకింగ్ క్లోజ్.. బోదిబోమంటున్న అన్నదాతలు - కేంద్ర రాష్ట్రాల ఆన్లైన్ నిబంధనలతో అన్నదాతల అవస్థలు - సెల్ఫోన్ చేతపట్టుకుని కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు - యాప్ ను రద్దు చేసి ప్రత్యామ్నాయ మార్గంలో యూరియా ఇవ్వాలని డిమాండ్**



రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని యాప్ విధానాన్ని తొలగించి గతంలో మాదిరిగానే రైతులకు నేరుగా యూరియా పంపిణీ చేయాలని అన్నారు. సాంకేతిక సమస్యలతో ఇబ్బంది పెట్టకుండా సులభమైన విధానంలో సకలంలో ఎరువులు అందేలా అధికారులు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

**- రైతు నందగిరి సాయి గౌడ్**

**కోనరావుపేట, సెప్టెంబర్.07 (ప్రజాజ్యోతి)**

యూరియా కోసం రైతులు నానా తిప్పలు పడుతున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వెయిటింగ్ యూరియా యాప్ తో రైతులకు కష్టాలు తప్పడం లేదు.యాప్ లో స్లాట్ ఓపెన్ అయిన రెండు మూడు సెకన్లలోనే బుకింగ్ అయిపోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుంచి యాప్ లోనే ఉంటున్నా బుక్ కావడం లేదని వాపోతున్నారు. టెక్నాలజీ తెలియని సాధారణ రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని అంటున్నారు.ఇలా అయితే మిగతా రైతులకు యూరియా ఎలా అందుతుందని ప్రశ్నిస్తున్నారు. యూరియా కోసం ఆధార్ కార్డులు పట్టుకుని సొసైటీల చుట్టూ తిరగలేక అన్నదాతలు అల్లాడిపోతున్నారు. పంటలకు ఎరువు వేసే సమయం దాటిపోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ప్రైవేట్ విక్రయ కేంద్రాల వద్దకు యూరియా బస్తాల కోసం పరుగులు తీస్తే యాప్ లో స్లాట్ బుక్ అయితేనే బస్తా ఇస్తామని లేదంటే ఖాళీ చేతులతోనే వెళ్లాల్సిందేనని అధికారులు తేల్చి చెప్తున్నారు దీనికి తోడు తరచు మొరాయిస్తున్న సర్వర్లు గంటల తరబడి రాని ఓటీపీలతో రైతులు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

మిగతా 2 లో

# సీఎంఆర్ బియ్యం డెలివరీని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

- డిఫాల్ట్ రైస్ మిల్లర్లు బకాయిలు చెల్లించకుంటే ఆస్తులపై చర్యలు
- బకాయిలు చెల్లించిన మిల్లర్లకు తదుపరి సీజన్‌లో ధాన్యం అలాట్మెంట్
- ప్రభుత్వ గోదాములను అనుమతి లేకుండా కేటాయించరాదు
- రైస్ మిల్లర్లతో సీఎంఆర్ డెలివరీపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 07 ప్రజా జ్యోతి:**

2025-26 సంవత్సరానికి సంబంధించిన ఖరీఫ్, రబీ పంటల కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీని రైస్ మిల్లర్లు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులతో కలిసి రైస్ మిల్లర్లతో సీఎంఆర్ డెలివరీ, డిఫాల్ట్ రైస్ మిల్లర్లు, బకాయిల చెల్లింపులు, గోదాముల లభ్యత తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ 2025-26 ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన సీఎంఆర్ బియ్యం డెలివరీలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సీఎంఆర్ డెలివరీ పూర్తి చేసేలా మిల్లర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్లు తమ బకాయిలను వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం ఆస్తులపై చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.బకాయిలను పూర్తిగా చెల్లించిన రైస్ మిల్లర్లకు తదుపరి సీజన్‌లో ధాన్యం అలాట్మెంట్ చేసే అవకాశం కల్పిస్తామని తెలిపారు. మిల్లర్లు తమ బకాయిలను సకాలంలో చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు.వానాకాలం ధాన్యం కొనుగోళ్లను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిల్వ చేసేందుకు అవసరమైన గోదాములను ముందుగానే గుర్తించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల అనంతరం నిల్వకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రభుత్వ గోదాములను అనుమతి లేకుండా ఎవరికీ కేటాయించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. గోదాముల లభ్యత, నిల్వ సామర్థ్యం, వినియోగానికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.సీఎంఆర్ డెలివరీ, ధాన్యం నిల్వ, గోదాముల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, ప్రభుత్వ లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# వెయిటింగ్ యూరియా యాప్ తో తప్పని తిప్పలు.. రైతులకు కష్టాలు

మొదటిపేజీ తరువాయి

కాబట్టి ప్రభుత్వం ఈ యాప్ విధానాన్ని తొలగించి, గతంలో మాదిరిగా ఇతర మార్గాల ద్వారా రైతులకు యూరియా అందేలా చూడాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయంపై అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలోచన చేయాలని అన్నదాతలు కోరుతున్నారూ.



# ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి ఎంపీడీవో రాజేందర్ తో పాటు , ఈవో వినీల్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు హమీద్, లక్కం నాంపల్లి, వేషాల వెంకటి, దేశెట్టి శేఖర్, ఎడబోయిన ప్రభాకర్, ప్రవీణ్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిజమైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పూర్తిస్థాయిలో అందలేదని ఆరోపించారు.ప్రస్తుతం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని, సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు లబ్ధిదారులకు సహకారం అందిస్తామని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ సందర్భంగా పల్లె కవితశ్రీనివాస్ కుటుంబ సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కమిటీ సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానోపాధ్యాయులకు సన్మానం.... మాజీ ఎంపిటిసి ఒగ్గు బాలాజీ యాదవ్....

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి మనోహరాచారి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు వచ్చిన సందర్భంగా పాఠశాలకు వెళ్లి సోమవారం రోజు ఆత్మీయ సన్మానం నిర్వహించారు విద్యార్థిని విద్యార్థులకు విశేష సేవలు అందించేందుకు ప్రభుత్వ గుర్తించి ఉత్త ఉపాధ్యాయుల అవార్డు ఇచ్చింది అందుకు హర్ష వ్యక్తం చేస్తూ ఆత్మీయ సన్మానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు బాలరాజు యాదవ్ మాజీ ఎంపిటీసీ శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.



# దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలి

**ముస్తాబాద్: సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, దళిత నాయకుడిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అనుచిత వ్యాఖ్యలను ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాంపల్లి శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యానికి దేవాలయమైన అసెంబ్లీ స్పీకర్ పదవిలో ఉన్న వ్యక్తిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు.దళిత సామాజిక వర్గానికి చెందిన స్పీకర్‌ను అవమానించే విధంగా తాతా మధు మాట్లాడటం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. దళిత నాయకుడిని గౌరవించలేని అహంకార ధోరణిని విడనాడాలని ఆయన హితవు పలికారు. అసెంబ్లీలో స్పీకర్‌ను గౌరవించడం ప్రతి సభ్యుడి బాధ్యత అని అన్నారు.స్పీకర్‌పై, ఆయన కుటుంబ సభ్యులపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న తాతా మధుపై పార్టీ అధిష్ఠానం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఇటువంటి వ్యాఖ్యలను ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలని కాంపల్లి శ్రీనివాస్ కోరారు.తాతా మధు చేసిన వ్యాఖ్యలు దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయని, వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్‌జీఎఫ్ పోటీల్లో ఐపీఎస్ విద్యార్థుల హవా

**సుల్తానాబాద్, సెప్టెంబరు 7:(ప్రజా జ్యోతి)**



మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో సుల్తానాబాద్‌లోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ (ఐపీఎస్) విద్యార్థులు ప్రతిభ చాటారు. మూడు రోజులపాటు నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో పలు విభాగాల్లో విజేతలుగా నిలిచి సత్తా చాటారు. అండర్17 బాలికల కబడ్డీ, బాలుర వాలీబాల్ విభాగాల్లో ప్రథమ



స్థానాలు సాధించారు.అండర్14 బాలికల ఖోఖో, అండర్17 బాలికల వాలీబాల్ విభాగాల్లో ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. అథ్లెటిక్స్ షాట్‌పుట్‌లోనూ విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచారు. అండర్14, అండర్17 బాలికల విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించగా, అండర్14 బాలుర విభాగంలో తృతీయ స్థానాన్ని దక్కించుకున్నారు. దీంతో పాఠశాల విద్యార్థుల క్రీడా ప్రతిభకు గుర్తింపు లభించింది.

**జిల్లా స్థాయిలోనూ రాణించాలి**

విజేతలుగా నిలిచిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ అభినందించారు. చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకుని నిరంతరం సాధన చేయాలని సూచించారు. మండల స్థాయిలో సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులను పోటీలకు సిద్ధం చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, సతీష్, జ్యోతిని వారు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ శివ, వైస్ ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బొప్పపూర్ జక్కుల చెరువులో వినాయక నిమజ్జనాలు చెయ్యొద్దు....

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 7: (ప్రజా జ్యోతి)**



రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని జక్కుల చెరువులో ఇతర గ్రామాల వినాయక విగ్రహాల నిమజ్జనాలు చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ ప్రజాప్రతినిధులు సోమవారం ప్రజావాణిలో స్థానిక మండల ఎంపీడీవో, ఎంఆర్ఓ, ఎస్‌హెచ్ఓలకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. జక్కుల చెరువులో గ్రామానికి మంచినీటి సరఫరా చేసే బావి ఉందని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో వినాయక విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేయడం వల్ల నీరు కలుషితమయ్యే అవకాశం ఉందని, దీంతో గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను ఆయా గ్రామాల్లోనే నిమజ్జనం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. జక్కుల చెరువులోని తాగునీటి వనరును కాపాడేందుకు అధికారులు తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు ప్రసాద్ రావు, ల్యాగల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో అసిస్టెంట్ కుక్ కోసం దరఖాస్తుల ఆహ్వానము

**తిమ్మాపూర్, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి)**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని కేజీబీవీ పాఠశాలలో అసిస్టెంట్ కుక్ గా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయుటకు అర్హత గల మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించ బడుచున్నవని మండలవిద్యాధికారి ఒక పకటన లొతెలిపారు.దీనికి ఏడవ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలి 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మధ్య వయసు కలిగి తిమ్మాపూర్ మండలంలోని మహిళలు మాత్రమే ఈ పోస్టుకు అర్హులు బయోడేటాను ఈ నెల తొమ్మిది బుధవారం నుండి పదకొండవ తారీకు శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల లోపు ఎం ఆర్ సి తిమ్మాపూర్ ఎల్ఎండి కాలనీ కార్యాలయము నందు గెజిటెడ్ అధికారి చే అటస్ట్ చేయబడిన ప్రతులు జతపరిచి,ఏడవ తరగతి మార్కులమెమో స్థానికతను ధ్రువీకరించు సర్టిఫికెట్ ఆధార్ కార్డుపుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రము ఈ ఎంపిక కేవలం కాంట్రాక్టు పద్ధతిలో మాత్రమేఉంటుంది.ఎంపికైన అభ్యర్థికి నెలకు 9750 రూపాయల గౌరవ వేతనంఇవ్వబడును.కుకింగ్ డెమోనిర్వహించబడును నిర్ణీత సమయము తర్వాత దరఖాస్తులు స్వీకరించబడవు ఈ ఎంపిక వాయిదా వేయుటకు అలాగే రద్దు చేయుటకు పూర్తి అధికారం కార్యాలయమునకు కలదు ఇతర వివరాల కోసం ఎంఆర్సి తిమ్మాపూర్ నందు సంప్రదించగలరని తిమ్మాపూర్ మండల విద్యాధికారి తెలిపారు.

# వేములవాడ రూరల్ ఎంపీడీఓ ఆఫీస్ లో 'ప్రజావాణి' అత్యధికంగా గృహ నిర్మాణ దరఖాస్తులే!

## - ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం: ప్రజావాణిలో ఎంపీడీఓ వెల్లడి

**వేములవాడ,సెప్టెంబర్,07:ప్రజాజ్యోతి.**



వేములవాడ రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. వినతులు స్వీకరించిన అనంతరం ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 11 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అందిన దరఖాస్తుల్లో అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు సంబంధించి 8 అర్జీలు రాగా, రెవెన్యూ శాఖకు 1, విద్యా శాఖకు 1, విద్యుత్ శాఖకు సంబంధించి 1 దరఖాస్తు వచ్చాయని వివరించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు పంపి, సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం ప్రజావాణిని నిర్వహిస్తోందని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## - మండల అధికారులకు వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ పార్టీ

**తిమ్మాపూర్, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి) :-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎంపీడీఓ కార్యాలయం వద్ద సోమవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మానకొండూరు మాజీశాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ సూచనల మేరకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి అలాగే మండల అధ్యక్షులు రావుల రమేష్ రాష్ట్ర నాయకులు ఉల్లెంగుల ఏకానందం ఆధ్వర్యంలో 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలను అమలు చేస్తానని 1000 రోజులైనా అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని ప్రతి మండల కేంద్రాలలో మండల పరిషత్ అధికారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఎల్లాడపేట ప్రాథమిక పాఠశాలలో దుస్తుల పంపిణీ.... సర్పంచ్ ఎలగందుల నరసింహులు

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల (పెద్దబడి) వద్ద విద్యార్థిని విద్యార్థులకు సర్పంచి ఎలగందుల నరసింహులు ప్రభుత్వం అందజేసిన ఉచిత దుస్తులను పంపిణీ చేశారు ప్రభుత్వము ఇచ్చే సౌకర్యాలను వినియోగించుకోవాలని పాఠశాల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# దేవుని గుట్ట తండా ,బొంగులకింది తాండ లలో దుస్తులు పంపిణీ

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని దేవుని కొట్ట తండా ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసి దుస్తులను విద్యార్థి విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో దేవుని గొప్ప సర్పంచి సుజాత రజిత మరియు ప్రధానోపాధ్యాయులు రోజా అంజలి అజయ్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# దళిత స్పీకర్‌ను అవమానించడం ప్రజాస్వామ్యంపై దాడి

## - వెలిచాలరాజేందర్ రావు

**కరీంనగర్ టౌన్,సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు తీవ్రంగా ఖండించారు. స్పీకర్‌ను అవమానించడం దళిత సమాజంతో పాటు రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని అన్నారు.తాతా మధుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో చట్టసభలకు పోటీ చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాప్రతినిధులు విధానాలను విమర్శించవచ్చని, కానీ రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారిని వ్యక్తిగతంగా దూషించడం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు.



# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం

**ఇల్లంతకుంట సెప్టెంబర్8(ప్రజా జ్యోతి)**

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బోల్లి రమేష్ ఎస్ జీ టి ని సోమవారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూరులో పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రిజ్వాన బేగం ఘనంగా సన్మానించరూ. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మాధవి అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో పాఠశాల తరపున అవార్డు రావడం కంది కట్కూర్ పాఠశాల కు గర్వకారణం అని అన్నారు విద్యార్థుల శ్రేయస్సు ప్రథమ లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేయడానికి మా పాఠ శాలల్లోని ఉపాధ్యాయులందరము కలిసికట్టుగా శ్రమిస్తూ విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం తోడ్పడుతాన్నారని తెలిపారు.



# ఇందిరమ్మ ఇంటితో పేదల సొంతింటి కల సాకారం

**జమ్మికుంట, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి):**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి 4వ వార్డుకు చెందిన లాడే శ్యామ్‌రావు దంపతులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుని సోమవారం గృహప్రవేశం చేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి వారిని అభినందించారు. ఆర్థిక ఇబ్బందులతో ఏళ్లుగా సొంతింటి కల నెరవేరలేదని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇల్లు మంజూరు కావడంతో ఆరు నెలల్లోనే నిర్మాణం పూర్తిచేసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా శ్యామ్‌రావు దంపతులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కుదాడి తిరుపతితో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్పీకర్‌పై తాతా మధు అనుచిత వ్యాఖ్యలు అవాంఛనీయం

## - వెంటనే వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలి

## - కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి:**

తెలంగాణ శాసనసభ స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎండి మునీర్ తీవ్రంగా ఖండించారు. స్పీకర్ పదవి ఏ ఒక్క పార్టీకి, వ్యక్తికి సంబంధించినది కాదని, అది శాసనసభ గౌరవానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీక అని పేర్కొన్నారు.రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను కించపరిచే విధంగా మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని మునీర్ అన్నారు. రాజకీయంగా పార్టీల మధ్య, నాయకుల మధ్య విభేదాలు ఉండవచ్చని, అయితే రాజ్యాంగబద్ధమైన పదవుల గౌరవాన్ని కించపరిచేలా వ్యక్తిగత దూషణలు, అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమంజసం కాదని స్పష్టం చేశారు."స్పీకర్‌ను అవమానించడం అంటే శాసనసభ గౌరవాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమే" అని ఎండి మునీర్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరూ రాజ్యాంగబద్ధమైన పదవుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు.ఎమ్మెల్సీ తాతా మధు తన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని తెలంగాణ శాసనసభ స్పీకర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఎండి మునీర్ డిమాండ్ చేశారు.

# తాత మధుబాబు వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆగ్రహం

## - ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్

**కరీంనగర్ టౌన్,సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి )**



దళితులను కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తే సహించబోమని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడు కొరివి అరుణ్ కుమార్ హెచ్చరించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధుబాబు చేసినట్లు పేర్కొంటున్న అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.ఇందిరా చౌక్ వద్ద సోమవారం కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించి తాత మధుబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కొరివి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. ఉన్నతమైన స్పీకర్ పదవిలో ఉన్న వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు.తాత మధుబాబు తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి తాజుద్దీన్, జీడి రమేష్, మీసాల సాయిలు, అబ్దుల్ రెహమాన్, ముల్కల కవిత, హస్తపురం తిరుమల, తీట్ల ఈశ్వరి, బత్తుల రాజ్ కుమార్, ఫహాద్, జక్కుల అఖిలేష్, బుర్ర రాహుల్, యనమల మంజుల, కాంపల్లి కీర్తి కుమార్, పెద్ది గారి తిరుపతి, ఎండి చాంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తాతా మధు రాజీనామా చేయాలి



## - స్పీకర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలి- కేసీఆర్ ఈ ఘటనపై స్పందించాలి

## - ఎమ్మెల్సీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి- దేవస్థానం మాజీ చైర్మన్ ఇంగిలే రామారావు

**ఇల్లందకుంట, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):**

అసెంబ్లీ స్పీకర్ అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిని ఓ ఎమ్మెల్సీ అసభ్య పదజాలంతో దూషిస్తూ, అమర్యాదకరంగా మాట్లాడటాన్ని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఇంగిలే రామారావు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.స్పీకర్‌ను కించపరిచేలా, అసభ్య పదజాలంతో మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థకు, శాసనసభ గౌరవానికి అవమానకరమని రామారావు పేర్కొన్నారు. రాజకీయ పార్టీల మధ్య విభేదాలు ఉండవచ్చని, విధానాలపై విమర్శలు చేయవచ్చని, అయితే రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిని వ్యక్తిగతంగా కించపరిచేలా మాట్లాడటం ఏ విధంగానూ సమర్థనీయం కాదన్నారు.దళితులు ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత స్థాయికి ఎదిగి, అత్యున్నత రాజ్యాంగ పదవులను అలంకరిస్తున్నప్పటికీ వారిపై వివక్ష, చిన్నచూపు, అవమానకరమైన వ్యవహారశైలి కొనసాగుతుండటం దురదృష్టకరమన్నారు. ఈ ఘటనపై సంబంధిత ఎమ్మెల్సీ తక్షణమే రాజీనామా చేసి, శాసనసభ స్పీకర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అలాగే సదరు ఎమ్మెల్సీపై శాసనసభ నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరారు.ఇటీవల జరిగిన ఎల్పీ సమావేశంలో శాసనసభాపతిని అవమానించేలా మాట్లాడటానికి మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రోత్సహించారా? అని రామారావు ప్రశ్నించారు. ఈ ఘటనపై ప్రతిపక్ష నేతగా కేసీఆర్ స్పష్టంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.టీఆర్ఎస్ నేతల అహంకారానికి ఈ ఘటన నిదర్శనమని విమర్శించారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలనే చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇంగిలే రామారావు పేర్కొన్నారు.

# ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి

- పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట ధర్నా, రాస్తారోకోకు దాసరి మనోహర్ రెడ్డి, దాసరి మమతారెడ్డి సంఘీభావం





**పెద్దపల్లి, సెప్టెంబర్ 7:**

ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నా, రాస్తారోకో కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో క్షేత్రస్థాయిలో కీలకంగా పనిచేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. తక్కువ పారితోషికంతో అనేక రకాల బాధ్యతలు నిర్వహిస్తున్న వారిపై అదనపు పనిభారం, టార్గెట్లు విధించడం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లపై విధిస్తున్న టార్గెట్లను ఎత్తివేయడంతో పాటు ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, వారిని బీఎల్ఓ విధుల నుంచి తొలగించాలని కోరారు. ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలు, ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆశా వర్కర్లు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి మాట్లాడుతూ ఆశా వర్కర్ల డిమాండ్లు న్యాయమైనవేనని, ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కోరారు. మహిళా కార్మికులపై అదనపు పనిభారం మోపకుండా వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, ప్రభుత్వం స్పందించే వరకు వారి తరఫున ప్రజా ఉద్యమానికి అండగా నిలుస్తామని దాసరి మనోహర్ రెడ్డి, దాసరి మమతారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సేవ చేయడం అదృష్టంగా భావించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి)**

భవిత కరీంనగర్ లో ఈరోజు జరిగిన విలీన విద్య రిసోర్స్ పర్సన్స్ మరియు ప్రత్యేక ఉపాధ్యాయుల ఒకరోజు శిక్షణ కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి సందర్శించారు భవితా కార్యక్రమాలను సమీక్షించారు. శిక్షణలో నేర్చుకున్న కొత్త అంశాలను అడిగి తెలుసుకున్నారు.ప్రశస్త వీడియోలను అందరూ ఉపాధ్యాయులచే వీక్షించేలా చేయాలని ఆదేశించారు.ఈనెల 21, 22 లో ప్రత్యేక అవసరాల ఉపకరణాల అంచనా క్యాంపు నిర్వహించనున్నట్లు తెలియజేశారు ఈ నెలాఖరులో ప్రత్యేక అవసరాల దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక ఆటల పోటీలు జిల్లా స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలియజేశారు విద్యార్థులకు అందువలన సదుపాయాలను తప్పనిసరిగా అందేటట్లు చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డి.శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్స్ లకన్ బాబు, గణేష్, వెంకటేశ్వరరావు, అట్ల శ్రీనివాస్ రెడ్డి,నరేందర్లు మరియు ఐ.ఇ.ఆర్.పిలు ప్రత్యేక బోధకులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ విధానాలతో దేశంలో తీవ్ర సంక్షోభం

## - ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్ కౌర్

**కరీంనగర్ బ్యూరో,సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి)**

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో దేశం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడుతోందని ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్ కౌర్ ఆరోపించారు. వ్యవసాయ సంక్షోభం, నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.కరీంనగర్‌లోని పద్మనాయక కళ్యాణ మండపంలో ఏఐటీయూసీ రాష్ట్ర 4వ మహాసభల ప్రతినిధుల సభ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. మహాసభల ప్రారంభ సూచికగా అమరజీవి మాదన నారాయణ స్మారక ప్రాంగణంలో ఏఐటీయూసీ జెండాను జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్ కౌర్ ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్మారక స్తూపాన్ని మహాసభల చీఫ్ ప్యాట్రన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆవిష్కరించారు.ప్రతినిధుల సభకు ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ యూసుఫ్ అధ్యక్షత వహించగా, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ స్వాగతోపన్యాసం చేశారు.




ఈ సందర్భంగా అమర్‌జీత్ కౌర్ మాట్లాడుతూ.. మోదీ పాలనలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలహీనపరుస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు నిధులు తగ్గిస్తున్నారని ఆరోపించారు. కార్పొరేట్లు, విదేశీ విద్యాసంస్థలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు విద్య అందుబాటులో లేకుండా పోయే ప్రమాదం ఉందన్నారు.దేశ సహజ వనరుల ఆధారంగా పరిశ్రమలను అభివృద్ధి చేసి పేదరికం, నిరుద్యోగాన్ని నిర్మూలించాలన్న స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తికి భిన్నంగా ప్రస్తుత పాలన సాగుతోందని ఆమె విమర్శించారు. జాతీయ ఆస్తులను బడా కార్పొరేట్లు, విదేశీ కంపెనీలకు అప్పగిస్తున్నారని ఆరోపించారు.దేశంలోని అధికశాతం మంది కార్మికులు అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారని, వారికి కనీస వేతనాలు, సామాజిక భద్రత, పెన్షన్ వంటి సౌకర్యాలు అందడం లేదన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలతో కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మిక హక్కులు, ట్రేడ్ యూనియన్లను బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. కార్మికులంతా ఐక్యంగా తమ హక్కుల పరిరక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.



### ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

మహాసభల చీఫ్ ప్యాట్రన్ చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. అనేక హామీలతో మూడుసార్లు అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక వర్గాన్ని శ్రమ దోపిడీకి గురిచేసే విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కార్పొరేట్ సంస్థలతో చేతులు కలుపుతున్న మోదీ ప్రభుత్వ విధానాలను వామపక్షాలు, కార్మిక వర్గం సహించబోదని హెచ్చరించారు.కార్మిక వర్గానికి అండగా నిలిచే విధంగా ఏఐటీయూసీ నాయకత్వం పనిచేయాలని, 106 సంవత్సరాలుగా కార్మికుల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటాలు సాగిస్తున్న సంస్థకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లోనూ కార్మిక వర్గానికి అండగా ఉంటామని పేర్కొన్నారు.

### ఐక్య పోరాటాలతోనే లేబర్ కోడ్‌లను తిప్పికొట్టాలి

ఏఐటీయూసీ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి వెంకట సుబ్బయ్య, సీఐటీయూ, హెచ్ఎంఎస్, టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శులు పాలడుగు భాస్కర్, ఉపేందర్, సూర్యం తదితరులు సౌహార్ద సందేశాలు అందించారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే విధంగా వ్యవహరిస్తోందని వారు విమర్శించారు.రైతులు, విద్యార్థుల పోరాటాల తరహాలో కార్మికులు కూడా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్‌లను తిప్పికొట్టేందుకు అన్ని కార్మిక సంఘాలు ఏకతాటిపైకి వచ్చి ఐక్య పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.ఆహ్వాన సంఘం ప్యాట్రన్ కలవేన శంకర్, ఏఐటీయూసీ రాష్ట్ర నిర్మాణ బాధ్యులు వి.ఎస్.బోస్, గౌరవాధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎం.నర్సింహా, ఉపాధ్యక్షులు కె.యేసురత్నం, బి.చంద్రయ్య, పి.ప్రేమ్ పావని, రాష్ట్ర కార్యదర్శులు ఎన్.కరుణకుమారి, ఎస్.విలాస్, సింగు నర్సింహారావు, బి.వెంకటేష్, పల్లా దేవేందర్‌రెడ్డి, టేకుమల్ల సమ్మయ్య, వై.ఒమయ్య, నారాటి ప్రసాద్, మేకల శ్రీనివాస్‌రావు, ఓరుగంటి యాదయ్య, ఎం.డి.ఇమ్రాన్, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి
మంగళవారం 08 సెప్టెంబర్ 2026

# పత్తి పంటలో డ్రోన్‌తో నానో ఎరువుల పిచికారీ సీతంపేటలో ఆత్మ ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన

**ఇల్లందకుంట సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):**

సీతంపేట గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో రైతు వడ్లూరి వెంకటేశ్వర్లు సాగు చేస్తున్న పత్తి పంటలో డ్రోన్ సాంకేతికతతో నానో ఎరువుల వినియోగంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. డ్రోన్ ద్వారా నానో ఎరువులను పత్తి పంటకు పిచికారీ చేసే విధానాన్ని రైతులకు అధికారులు ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయంలో వినియోగించడం ద్వారా సమయం, కూలీల ఖర్చును తగ్గించడంతో పాటు ఎరువులను సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని అధికారులు వివరించారు.రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను సద్వినియోగం చేసుకొని పంటల సాగులో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు జి. సునీత, మండల వ్యవసాయ అధికారి ఎం. సూర్యనారాయణ, ఆత్మ ఏటీఎం బి. స్రవంతి, ఏఈవోలు మమత, ప్రవళిక, రాకేష్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.




# 420 హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## - పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 7, ప్రజాజ్యోతి:**

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆరోపించారు. సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో హామీల అమలుపై వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు, వృద్ధులు, వికలాంగులు, ఉద్యోగులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీల్లో చాలా వరకు అమలు కాలేదన్నారు. ఆరు గ్యారంటీలతో పాటు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కాలపరిమితితో అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలుపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. పెండింగ్ హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతా రెడ్డి మాట్లాడుతూ మహిళలు, యువత, విద్యార్థులు, పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులపై కలెక్టర్ నిర్లక్ష్యం తగదు

## - ఫీజు రాయితీ జీవో వెంటనే విడుదల చేయాలి

## - 500 మంది జర్నలిస్టు కుటుంబాల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు

## - ఉద్యమం తప్పదని పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ హెచ్చరిక





**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబరు 7 ప్రజా జ్యోతి:**

ప్రజలకుప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రంలోని 32 జిల్లాల్లో జర్నలిస్టుల పిల్లల ప్రైవేట్ విద్యా ఫీజుల రాయితీకి సంబంధించి కలెక్టర్లు జీవోలు జారీ చేసినా.. పెద్దపల్లి జిల్లాలో మాత్రం ఆ ప్రక్రియను నాన్చడం దారుణమన్నారు.జిల్లా కలెక్టర్ నిర్లక్ష్య, అహంకార ధోరణి కారణంగా జిల్లావ్యాప్తంగా దాదాపు 500 మంది జర్నలిస్టు కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మొదటి బిడ్డకు 100 శాతం, రెండో బిడ్డకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాల్సి ఉన్నప్పటికీ, జిల్లా యంత్రాంగం నుంచి స్పష్టమైన ఆదేశాలు లేకపోవడంతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల కోసం జర్నలిస్టు కుటుంబాలపై ఒత్తిడి తెస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మొదటి సెమిస్టర్ పరీక్షల సమయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.ఇప్పటికైనా కలెక్టర్ తన నిర్లక్ష్యాన్ని వీడి తక్షణమే జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీ జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాకు చెందిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయరమణారావు, డీసీసీ అధ్యక్షుడు మక్కాన్ సింగ్ తదితరులు ఈ సమస్యపై తక్షణమే స్పందించి కలెక్టర్ ద్వారా జీవో జారీ చేయించాలని కోరారు.

### దశలవారీ ఉద్యమం తప్పదు

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ఇంకా జాప్యం చేస్తే మాత్రం ఇక చూస్తూ ఊరుకునేది లేదని శ్రీనివాస్ హెచ్చరించారు. జర్నలిస్టులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి దశలవారీగా తీవ్రస్థాయి ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.

### ఇళ్ల స్థలాలపై కూడా కార్యాచరణ ఏది?

గతంలో జర్నలిస్టులకు మంజూరైన ఇళ్ల స్థలాల విషయంలోనూ జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందేలా సంబంధిత అధికారులతో వెంటనే కార్యాచరణ రూపొందించి ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను ఇకనైనా అధికారులు ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరించాలని కోరారు.

# స్పీకర్‌పై వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీపై చర్యలు తీసుకోవాలి

**జమ్మికుంట, సెప్టెంబరు 7(ప్రజా జ్యోతి):**

అసెంబ్లీ సాక్షిగా ఉన్నత పదవిలో ఉన్న స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆ పార్టీ క్షమాపణ చెప్పాలని, ఎమ్మెల్సీపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.దళిత సామాజిక వర్గానికి చెందిన స్పీకర్‌పై ఈ విధంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని రమేష్ అన్నారు. గతంలో దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు.. ప్రస్తుతం అదే దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి స్పీకర్‌గా ఉన్నత పదవిలో కొనసాగడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యానికి ఇది చీకటి దినమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన ప్రజాప్రతినిధులు సభ వెలుపల దుర్భాషలకు దిగడం సరికాదన్నారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రజా సమస్యలను పరిష్కరించకుండా, ప్రతిపక్షంలోనూ అదే విధానాన్ని కొనసాగిస్తోందని ఆరోపించారు.స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యల విషయంలో తాతా మధుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దళిత సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రమేష్ హెచ్చరించారు.



# ప్రజా పాలన కాదు... ప్రజా వ్యతిరేక ప్రభుత్వం

**ఇల్లందకుంట సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):**

తెలంగాణలో ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని సిరిసేడు గ్రామ సర్పంచ్ రేణికుంట్ల శ్యామల కుమార్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సిరిసేడు గ్రామంలో సోమవారం ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేణికుంట్ల శ్యామల కుమార్ మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల పేరుతో 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నయవంచనకు గురిచేసిందని ఆరోపించారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదని, ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని విమర్శించారు. వృద్ధాప్య పింఛన్లు పెంచుతామని, నిరుద్యోగ భృతి ఇస్తామని, విద్యార్థినులకు స్కూటీలు అందజేస్తామని, విద్యా భరోసా కింద విద్యార్థులకు రూ.5 లక్షల రుణం అందిస్తామని, రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి యువత, విద్యార్థులను మోసం చేశారని ఆరోపించారు.అదేవిధంగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద అదనంగా తులం బంగారం ఇస్తామని, మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు



పూర్తవుతున్నా ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని శ్యామల కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేకే, చిన్నరాయుడు, ముస్తఫా, దామోదర్, చిరంజీవి, తారక్, మురళి, అనిల్, శేఖర్, జితేందర్, సంపత్, పరుశరామ్, ప్రమోద్, రాజు, చంద్రమౌళి, అరవింద్, శివ, జానీ, రాకేష్, సధి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను గోస పెడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇక మనుగడ లేదు

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి

**తిమ్మాపూర్,సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి):-**

ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను గోస పెడుతున్న రేవంత్ రెడ్డి ఇక ప్రభుత్వానికి మనుగడ లేదనీ, విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వానికి కౌంట్ డౌన్ ప్రారంభమైందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు.ఫీజు రియంబర్స్మెంట్ బకాయులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున హైదరాబాదులో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల బిజెపి నేతలు పాల్గొన్నారు.చలో అసెంబ్లీ ప్రోగ్రామ్ సందర్భంగా అసెంబ్లీ వైపు తల్లి వెళ్ళిన తిమ్మాపూర్ బీజేపీ నాయకులు కార్యకర్తలను అరెస్టు చేసి అల్గునూర్ గంజ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ అక్రమ అరెస్ట్ లపై రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ చెల్లించకుండా వారి భవిష్యత్తు తో చెలగాటం పడుతుందని మండిపడ్డారు. విద్యార్థులు పై చదువు లేక పోతున్నారని, కొంతమంది విద్యార్థులు ఆత్మ హత్యలకు పాల్పడే పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలని లేకపోతే బిజెపి ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ



కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సంజీవ రెడ్డి,కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివెద మహిపాల్ రెడ్డి ,తిమ్మాపూర్ మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్,మండల కిసాన్ మోర్చా కార్యదర్శులు మధుకర్ రెడ్డి, శ్రీనివాస్,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ గ్రహీత అవార్డు పొందిన ఉపాధ్యాయునికి కాంగ్రెస్ నాయకుల సన్మానం..

**ముత్తారం ,సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రానికి చెందిన రాపెల్లి అశోక్ సార్ ఇటీవల కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన సందర్భంగా సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, ముత్తారం మండల మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బొల్లేని బుచ్చంరావు,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్, మాజీ సర్పంచ్ లు తూటి రజిత-రఫీ,తాటిపాముల వకుళారాణి శంకర్,కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాపల్లి సురేందర్,వార్డు సభ్యులు మేదరి శేఖర్ కుక్కల చంద్రమౌళి,మల్యాల లక్ష్మీ దేవేందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్, కె.వి చారి,గుడి కొండల్ రెడ్డి,నూనేటి కృష్ణ,అల్లం దేవేందర్ రెడ్డి,భేద సంపత్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు తదితరులు పాల్గొన్నారు.



# తిమ్మాపూర్ లో ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మ దహనం

**తిమ్మాపూర్,సెప్టెంబర్ 7(ప్రజాజ్యోతి):-**

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేత కేసీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మలను దహనం చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్ మాట్లాడుతూ రాజ్యాంగపరమైన స్పీకర్ పదవిలో ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్ పరుషపదజాలంతో దూషించడంఆక్షేపణీయన్నారు.స్పీకర్ కు భేషరతుగా ఎమ్మెల్సీ మధు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.దళితులంటేనే గిట్టని కేసీఆర్, మధు లాంటి వారి అహంకారాన్ని తగ్గించాలంటే శిక్ష తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దావు సంపత్ రెడ్డి, నుస్తులాపూర్, పోరండ్ల ప్యాక్స్ చైర్మన్లు మోరపల్లి రమణారెడ్డి,గోపు మల్లారెడ్డి,పార్టీ నాయకులు గంకిడి లక్ష్మారెడ్డి, శ్రీగిరిరంగారావు,కంది అశోక్ రెడ్డి, బుదారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, తమ్మనవేణి రమేశ్, పొన్నాల సంపత్, రెడ్డిగానిరాజు, సంపత్ రెడ్డి,శ్రీనివాస్,పోతుగంటి శ్రీనివాస్,రజాక్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీఅధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# 8న కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద డప్పుల దండోరా

## - టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**తిమ్మాపూర్,సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి):-**

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, దళిత నేత గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుతో పాటు ఆ పార్టీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానించడాన్ని నిరసిస్తూ మంగళవారం ఎర్రవెల్లి లోని కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద డప్పుల దండోరా కార్యక్రమం నిర్వహించనున్నట్లు టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన



పేర్కొన్నారు.దళితుల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడిన బీఆర్ఎస్ నేతల వైఖరిని నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో దళితులు డప్పులతో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

ప్రజాజ్యోతి

మంగళవారం 08 సెప్టెంబర్ 2026

# కోనరావుపేటకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు ఉత్తర్వులు జారీ

## - కృషి చేసిన సీఎం రేవంత్, విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపిన మండల అధ్యక్షుడు మానుక సత్యం



**కోనరావుపేట,సెప్టెంబర్. 07 (ప్రజా జ్యోతి)**

కోనరావుపేట మండలానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను మంజూరు చేస్తూ సోమవారం అధికారులు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానుక సత్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య, మెరుగైన వాతావరణం కల్పించడమే తెలంగాణ పబ్లిక్ స్కూల్ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు, విద్యార్థులకు అన్ని ఆధునిక సౌకర్యాలు అందించాలనే గొప్ప లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ పబ్లిక్ స్కూల్స్ ను అభివృద్ధి చేస్తోందని పేర్కొన్నారు.కోనరావుపేట మండలానికి పబ్లిక్ స్కూల్ రావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

---

# మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జీత్ కౌర్‌కు ‘శిక్షా రత్న అవార్డు‘ ప్రదానం

**చిగురుమామిడి /సెప్టెంబర్ 07, ప్రజా జ్యోతి,**

చిగురుమామిడి మండలం ముల్కనూర్ తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జీత్ కౌర్ ప్రతిష్టాత్మక ‘శిక్షా రత్న అవార్డు–2026‘ను అందుకున్నారు.హైదరాబాద్‌లోని కాన్హా శాంతి వనంలో సెప్టెంబర్ 6, న సూపర్ ఏఐ ఫౌండేషన్‘, ‘హరి యూనివర్సిటీ‘ మరియు ‘స్టడీ 9 మీడియా‘ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. విద్యారంగంలో ఆమె కనబరిచిన అంకితభావం,విద్యా నాయకత్వ గుర్తించి ప్రిన్సిపాల్ హర్జీత్ కౌర్ ను సత్కరించారు.ఈ కార్యక్రమంలో సూపర్ ఏఐ ఫౌండేషన్ ఫౌండర్ నిఖీలు గుండా, హరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. మల్గిరెడ్డి నర్సిరెడ్డి, మరియు స్టడీ 9 మీడియా ఫౌండర్ చేతుల మీదుగా హర్జీత్ కౌర్ ఈ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.



# జలసిరి కాంపౌండ్ నిర్మాణ పనులను. ప్రారంభించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. గంగారం గ్రామంలో. వి .బి. జి. రాంజీ పథకంలో భాగంగా. నూతనంగా నిర్మిస్తున్న. జల శ్రీ కాంపౌండ్ పనులను. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. స్థానిక సర్పంచ్ రేకుల జ్యోతి రఘు తో కలిసి సోమవారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి సర్పంచ్ అరెల్లి రమేష్. మేడి అశోక్. బద్రి.ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్. వంశీ. మిర్యాల మల్లేష్. తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ హామీలు 420...

## అమలు చేసింది గోరంత, బాకీ పెట్టింది కొండంత

### - కోనరావుపేటలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బిఆర్ఎస్ భారీ నిరసన ర్యాలీ

### - తహసీల్దార్, ఎంపీడీఓలకు వినతి

**కోనరావుపేట,సెప్టెంబర్.07(ప్రజాజ్యోతి)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీల్లో అమలు చేసింది గోరంత, చేయాల్సింది కొండంత ఉందని, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా సబ్బండ వర్గాలను మోసం చేసిందని బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు విమర్శించారు.కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ విఫల పాలనపై, నెరవేర్చని హామీలపై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల నాయకులతో కలిసి స్థానిక ఎంపీడీఓ, తహసీల్దార్ లకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ... కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ అభివృద్ధిని విస్మరించి నిరంకుశ, నియంత పాలన సాగిస్తోందని మండిపడ్డారు.






**రైతు భరోసా బకాయిలు రూ.400 కోట్లు...**

రైతు భరోసా కింద ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు రూ.12 వేలు మాత్రమే ఇస్తున్నారని, ఇప్పటికే మూడు పంటల కాలాలకు సంబంధించిన నిధులను ఎగ్గొట్టారని విమర్శించారు. గత దీ=హా ప్రభుత్వ హయాంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 1,30,954 మంది రైతులకు ప్రతి పంటకు రూ.131.04 కోట్లు అందించామని, కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సార్లు ఎగ్గొట్టిన బకాయిలే దాదాపు రూ.400 కోట్లు ఉన్నాయని లెక్కలతో వివరించారు.ప్రభుత్వానికి రైతులపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే, ముందుగా ఎగ్గొట్టిన ఆ రూ.400 కోట్ల రైతుబంధు నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని, లేదంటే రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుల గురించి మాట్లాడే ముందు ఆది శ్రీనివాస్ తన స్థాయి ఏంటో తెలుసుకోవాలని హెచ్చరించారు. రైతులు, మహిళలు, యువత, వెనుకబడిన వర్గాలను మోసం చేసిన ఈ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి 6 గ్యారెంటీలతో పాటు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని, లేనిపక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలను సమీకరించి పోరాటాలను మరింత తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రామ్మోహన్ రావు, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, సర్పంచులు బొజ్జం మల్లేశం, నాగరాజు, వెంకటేష్, స్వామిదాస్, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, దీ=హా మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు భూమిరెడ్డి మహేష్, మాజీ ఎంపీపీ చంద్రయ్య, దీ=హా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాత మధుసూదన్ వ్యాఖ్యలు యావత్ తెలంగాణ దళిత జాతికి అవమానకరం: చైర్మన్ పుల్కం రాజు

- వేములవాడలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ దిష్టిబొమ్మ దహనం
- తాతా మధుసూదన్ ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలి: రొండి రాజు
- దళిత జాతికి కేసీఆర్, కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్





**వేములవాడ,సెప్టెంబర్,07:ప్రజాజ్యోతి.**

రాజ్యాంగబద్ధమైన తెలంగాణ శాసనసభాపతి స్థానంలో ఉన్న దళిత బిడ్డ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అనుచిత వ్యాఖ్యలు చేయడంపై వేములవాడలో తీవ్ర నిరసన జ్వాలలు వ్యక్తమయ్యాయి. స్పీకర్‌ను ఉద్దేశించి ఎమ్మెల్సీ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ వేములవాడ పట్టణ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ వ్యవహారంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌పై తక్షణమే చట్టరీత్యా చర్యలు తీసుకుని, ఆయన శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట ఎమ్మెల్సీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. అత్యున్నతమైన రాజ్యాంగబద్ధ స్థానాన్ని, అసెంబ్లీ సభాపతి పీఠాన్ని అవమానించడం అంటే సమగ్ర దళిత సమాజాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను, భారత రాజ్యాంగాన్ని తీవ్రంగా అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీకి దళితుల పట్ల ఉన్న చులకన భావాన్ని, నైజాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయని దుయ్యబట్టారు. తెలంగాణ యావత్తు దళిత జాతిని హేళన చేసేలా మాట్లాడటం తీవ్రంగా ఖండించదగిన విషయమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్పీకర్ స్థానానికి ప్రత్యేక గౌరవం ఉంటుందని, అటువంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఎంతమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. తమ పార్టీ ఎమ్మెల్సీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ బీఆర్ఎస్ పార్టీ అధినేతలు కేసీఆర్, కేటీఆర్‌లు వెంటనే స్పందించాలని పుల్కం రాజు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అగ్రనేతలు రాష్ట్ర దళిత సమాజానికి, యావత్ దళిత జాతికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని స్పష్టం చేశారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించిన ఎమ్మెల్సీపై తగిన చర్యలు తీసుకోకపోతే, బీఆర్ఎస్ నాయకుల అహంకార ధోరణికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, పట్టణ కౌన్సిలర్ లు , తోట రాజు కొక్కుల. బాలకృష్ణ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, రూరల్ మండల అధ్యక్షుడు సోయినేని కరుణాకర్, సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు సామ తిరుపతిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు కూరగాయల కొమురయ్య సంఘ.స్వామి యాదవ్ వకుళభరణం. శ్రీనివాస్, ఫిర్ మమ్మద్,బొడ్డు రాములు, ఏడపల్లి అనిల్, రొమాల ప్రవీణ్, సారా శ్రీనివాస్, సాదుల్ల, సోమినేని బాలు, బుట్టి రమేష్, చొప్పరి భాస్కర్, నక్క సాయి యాదవ్,వెలిచాల మల్లేశం కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ అసమర్థ పాలనకు వెయ్యి రోజులు మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

**చొప్పదండి, సెప్టెంబర్ 7(ప్రజాజ్యోతి):**




కాంగ్రెస్ వెయ్యి రోజుల అసమర్ధ పాలన మోసాలతో, దగాలతో అత్యంత దిగ్విజయంగా పూర్తి చేసిందని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అని గారడీలు చేసి, 420 హామీలు అడిగితే అరెస్టులు చేసి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకత పాలన కొనసాగిస్తుందని విమర్శించారు.అసెంబ్లీ ప్రాంగణంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలపై పోలీసుల దౌర్జన్య కాండకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆధ్వర్యంలో చొప్పదండిలో బిఆర్ఎస్ నాయకులు మహా ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ అధికారం చేపట్టి వెయ్యి రోజులు పూర్తవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీను కూడా నెరవేర్చలేదని అన్నారు.శాసనసభ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజా గొంతుకై ప్రభుత్వాన్ని నిలదీయాలని చూస్తే, అసెంబ్లీ గేటు బయటనే అరెస్టు చేశారని చెప్పారు.బిఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేను మెడపట్టి తోసేసారని, ఇదేనా ప్రజాపాలన అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలకే కాదు తెలంగాణ శాసనసభకు కూడా రక్షణ లేని పరిస్థితి ఈ రోజు ఏర్పడిందని అన్నారు. తమ నాయకులను, కార్యకర్తలను ఎన్నిసార్లు అక్రమ అరెస్టు చేసినా తెలంగాణ ప్రజలకుమీరు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, 420 హామీలను నెరవేర్చుదాక వదలబోమన్నారు. తెలంగాణ రైతుల, విద్యార్థుల,మహిళల,వృద్ధుల, ఉద్యోగుల పక్షాన అడుగడుగునా ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని పేర్కొన్నారు.

# బి. ఆర్. ఎస్. ఎం ఎల్ సి. తాత మధుసూదన్ దిష్టిబొమ్మ దగ్ధం

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని .అంబేద్కర్ విగ్రహం సమీపంలో గల రహదారిపై. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రోజున. అసెంబ్లీలో స్పీకర్ ప్రసాదు పట్ల బి.ఆర్.ఎస్ ఎమ్మెల్సీ తాత మధుసూదన్ .అమర్యాదగా బూతు పదాలతో దూషించడాన్ని నిరసనగా. సోమవారం రోజున దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బి.ఆర్.ఎస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లంక సదయ్య .కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణసదయ. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి .కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునీర్ .కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గీసరాజు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీంఖాన్. సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు బంగారి రమేష్. సర్పంచి జిన్న రామచంద్రారెడ్డి .మాజీ ఎంపీటీసీ మొగిలి సదానందం .మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# స్పీకర్ పై నోరు జారితే ఊరుకోం - ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మ దహనం

- స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు అమానుషమన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మానుక సత్యం

**కోనరావుపేట,సెప్టెంబర్.07 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం అమానుషమని కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానుక సత్యం అన్నారు.సోమవారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేసి హేళనగా మాట్లాడినందుకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఒక ఎమ్మెల్సీగా ఉండి కూడా సమావేశాల్లో నియమ నిబంధనలు పాటించకుండా, దళిత నాయకుడైన స్పీకర్ ను అవమానపరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే తాతా మధు బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు షేక్ ఫిరోజ్ పాషా, గొట్టే రుక్మిణి, చంద్రగిరి గోపాల్, సర్పంచ్ మస్కూరి కాశీరాం, ఏఎంసీ మార్కెట్ డైరెక్టర్లు, ఫ్యాక్స్ డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..420 హామీలు శూన్యం..

## - ప్రజావాణిలో మండలా పరిషత్ అధికారికి నిరసన తెలిపి

## వినతి పత్రం సమర్పించిన బీఆర్ఎస్ నాయకులు.





**ముత్తారం,సెప్టెంబర్ 07 ప్రజా జ్యోతి**

సోమవారం రోజు మండల కేంద్రంలోనీ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందని ఆరోపిస్తూ ముత్తారం మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం బీఆర్ఎస్ నాయకులు ప్రజావాణిలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోకి వినతిపత్రం సమర్పించి, ప్రభుత్వం ఎన్నికల హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలును పూర్తిగా విస్మరించిందని విమర్శించారు.మహిళలకు ప్రకటించిన ఆర్థిక భరోసా పథకాలు ఆశించిన స్థాయిలో అమలు కావడం లేదని, విద్యార్థులకు విద్యా రంగంలో ఇచ్చిన హామీలు నెరవేరలేదని ఆరోపించారు. రైతులకు పూర్తి స్థాయి రుణమాఫీ, సాగుకు అవసరమైన మద్దతు అందడం లేదని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి అంశాలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని, ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో అధికారాన్ని అప్పగించారని, పాలనలో మాత్రం హామీల అమలు కనిపించడం లేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, ప్రభుత్వం వెంటనే ఎన్నికల హామీల అమలుకు కార్యాచరణ ప్రకటించాలని కోరారు.నిరసన విషయం తెలుసుకున్న ముత్తారం ఎస్సై రవికుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని బీఆర్ఎస్ నాయకులతో చర్చించారు. శాంతియుతంగా తమ నిరసనను వ్యక్తం చేసిన నాయకులు అనంతరం కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, మాజీ పిఎస్సి చైర్మన్ గుజరాజిరెడ్డి సర్పంచ్ అధ్యక్షులు నూనె కుమార్, మహిళ మండల అధ్యక్షురాలు పప్పు స్వప్న, చంద్రమౌళి, సీనియర్ నాయకులు నాంసాని సమ్మయ్య, కట్కూరి రాజిరెడ్డి, రమణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నరేడ్ల రమేష్, మాజీ సర్పంచులు శ్రీనివాస్ తిత్తుల శ్రీనివాస్, విక్కినేని సుధాకర్ రావు షేర్ స్వామి అయితే రాజు, దాసరి దామోదర్, పొలం మల్లయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్..

**ముత్తారం, సెప్టెంబర్ 07(ప్రజా జ్యోతి)**

మండలంలోని కేసనపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, రామగళ్ళ రాజమ్మ, రాజయ్య లను అనారోగ్యంతో బాధపడుతున్న వారిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మండల బిఆర్ఎస్ నాయకులు తో కలిసి ఆరోగ్య పరిస్థితుల ను అడిగి తెలుసుకొని పరామర్శించారు, అనంతరం ఇటీవల మచ్చుపేట గ్రామానికి చెందిన అలిశెట్టి బుచ్చవ్వ, మృతి చెందగా, వారి కుటుంబాన్ని మాజీ శాసనసభ్యులు పుట్ట మధు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి బుచ్చవ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల బి ఆర్ఎస్ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు పప్పు స్వప్న చంద్రమౌళి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్, వెంకట్ రెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నేతల అరెస్టు అప్రజాస్వామికం - ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

## - అంబేద్కర్ చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలతో బిఆర్ఎస్ నిరసన

## - చల్మెడ లక్ష్మీనరసింహారావు

**కోనరావుపేట,సెప్టెంబర్.07 (ప్రజాజ్యోతి)**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నల్ల టీషర్టులు ధరించి నిరసన తెలిపేందుకు వెళ్లిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సహా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీ గేటు వద్దే పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు మండిపడ్డారు.సోమవారం కోనరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల పార్టీ శ్రేణులు, నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ వైఫల్యాలు, అమలు కాని హామీలపై ప్రశ్నిస్తున్న ప్రజాప్రతినిధులను అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ప్రతిపక్ష గొంతు నొక్కాలని చూడటం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని విమర్శించారు.పోలీసులు బలవంతంగా తరలించే క్రమంలో కేటీఆర్ కు గాయాలవడం, పలువురు నాయకుల చొక్కాలు చిరిగిపోవడం బాధాకరమన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలపై నిరంకుశ వైఖరిని విడనాడాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మండల దీ=ా అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సింగిల్ విండో చైర్మన్ రామ్మోహన్, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానసిక దివ్యాంగురాలిపై లైంగిక దాడి

**చిగురుమామిడి/ సెప్టెంబర్ 07, ప్రజా జ్యోతి,**

చిగురుమామిడి మండలంలోని ఉల్లంపల్లి గ్రామానికి చెందిన మానసిక దివ్యాంగురాలైన యువతిపై అదే గ్రామానికి చెందిన బల్లు బాలకృష్ణ లైంగిక దాడికి పాల్పడినాడు.ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి యువతిపై దాడికి పాల్పడినట్లు బాధితురాలు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె అరుపులు విని కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకోవడంతో నిందితుడు అక్కడి నుంచి పరారైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్సై జగదీశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నామని, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

# గూడెంలో 25 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**ముస్తాబాద్, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):**

గూడెంగ్రామంలోని నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ చిట్టినేని మాధవివెంకటేశ్వరరావు దంపతుల ఆధ్వర్యంలో 25 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. పేద కుటుంబాలకు అవసరమైన సరుకులను అందజేయడం ద్వారా తమ వంతు సహాయం అందించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకోవడం అభినందనీయమని, ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయాన్ని అందించేందుకు మరింత మంది ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాటిపల్లి శంకర్, విద్యాసాగర్ రావు, దగ్గు భవిత, నవీన్, వార్డు సభ్యులు పరశురాములు, అబి గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ బాలమల్లు, మాజీ ఎంపీటీసీ శ్రీధర్, అంజాలరావు, శ్రీనివాసరావు, గిరి, రత్నాకర్, లక్ష్మీపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ లో ప్రజావాణి

- ఎంపీడీవో. సుధాకర్ కుమార్.

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని .మండల పరిషత్ కార్యాలయంలో. ఎంపీడీవో సుధాకర్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు .వివిధ సమస్యల కొరకు 6 వినతి పత్రాలు వచ్చినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాపల్లి రాముడు .మండల పరిషత్ సూపర్డెంట్ శ్రీధర్. సీనియర్ అసిస్టెంట్ రంగు రవి. జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి. టైపిస్టు లక్ష్మణ్. సెక్రటరీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయురాలుకు ఘన సన్మానం

**ధర్మారం, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):**

ఖిలావనపర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్నకు ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు లభించిన సందర్భంగా గ్రామంలో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు అందుకున్న స్వప్నను ఖిలావనపర్తి గ్రామ సర్పంచ్ మోతె కనకయ్య ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మోతె కనకయ్య మాట్లాడుతూ.. ప్రధానోపాధ్యాయురాలు స్వప్న అంకితభావంతో విద్యార్థులకు అందిస్తున్న సేవలకు దక్కిన గౌరవమే ఈ అవార్డు అని అన్నారు. రానున్న రోజుల్లో మరింత బాధ్యతగా పనిచేస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేసి మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోతెకావ్య వెంకటస్వామి,వార్డు సభ్యులు సాగంటి కుమార్, తొట్ల అనిల్,జెంగిలి గట్టుస్వామి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మైనార్టీ వాక్ఫ్

- బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్

**గంభీరావుపేట సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర మైనార్టీ వాక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ సోమవారం గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు చీకోటి సత్తయ్య పెద్ద కుమారుడైన చీకోటి భాస్కర్ అనారోగ్యంతో మృతిచెందగా, మృతి చెందిన విషయం తెలుసుకొని మృతునిఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వీరు వెంట మాజీ సర్పంచ్ అక్క పల్లి బాలయ్య, దేశెట్టి రాజశేఖర్, టేకుమల ప్రవీణ్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..



# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. బీఆర్ఎస్ నేతల తీరుపై కాంగ్రెస్ ధర్నా

**సుల్తానాబాద్: సెప్టెంబర్ 7(ప్రజా జ్యోతి)**

అసెంబ్లీ స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ సుల్తానాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలక సతీష్ ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నేతల తీరును ఖండిస్తూ నినాదాలు చేశారు.స్పీకర్ పదవికి గౌరవం ఇవ్వాలని, అనుచిత వ్యాఖ్యలు చేసిన వారు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, విజయరమణారావు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీతాతమధుసూదన్ చట్ట పరమైనచర్యలుతీచుకోవాలి

- రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షు

డు. సోయినేని కరుణాకర్

**వేములవాడ,సెప్టెంబర్,07:ప్రజాజ్యోతి.**

రాజ్యాంగబద్ధమైన తెలంగాణ శాసనస భాపతి స్థానంలో ఉన్నదళిత బిడ్డ,స్పీకర్ గడ్డం.ప్రసాద్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీతాతామధు సూదన్ అనుచిత వ్యాఖ్యలు చేయడంపై వేములవాడ లో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.స్పీకర్‌నుఉద్దేశించి ఎమ్మెల్సీ చే సిన అనుచిత వ్యాఖ్యలను నిర సిస్తూ వేములవాడ పట్టణం తె లంగాణ తల్లి విగ్రహం వద్ద వే ములవాడ రూరల్ మండలం అధ్యక్షులుఆధ్వర్యంలోకాంగ్రెస్ శ్రేణులు తీవ్రస్థాయిలోమండిపడ్డారు. ఈవ్యవహారంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌పై తక్షణమేచట్టరీత్యాచర్యలుతీసుకోవాలి అని వేముల వాడ రూరల్ పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ కు పి ర్యాదు చేశారు , కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,రూరల్ స ర్పంచ్ లఖోరమ్ మండలఅధ్య క్షుడు సామతిరుపతిరెడ్డి, వట్టే ములసర్పంచ్,రంగువెంకటేష్,గౌడ్,వివిధగ్రామాలసర్పంచులు జిల్లాకాంగ్రెస్పార్టీనేతలువకుళభరణంశ్రీనివాస్,ఏడపల్లిఅనిల్,రొమాలప్ర పవీణ్,కాంగ్రెస్,పార్టీప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలోపాల్గొని తమ నిరసనను వ్యక్తం చే శారు.




# 19 నుంచి ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు

**కొడిమ్యాల, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు సెప్టెంబర్ 19 నుంచి ప్రారంభం కానున్నట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఎంఈఓ కార్యాలయంలో పీడీలు, పీఈటీలతో సమావేశం నిర్వహించారు.ఈ నెల 19న అండర్-14,17 బాలబాలికలకు వాలీబాల్, 21న కబడ్డీ, ఖో-ఖో, 22న అథ్లెటిక్స్ పోటీలు, 22న మధ్యాహ్నం 3 గంటలకు బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు చదువు, పుట్టిన తేదీ, ఆధార్ ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని ఎస్‌జీఎఫ్ మండల కన్వీనర్ బూట్ల రాజమల్లయ్య తెలిపారు. సమావేశంలో పీడీలు లక్ష్మీరాంనాయక్, బీరయ్య, శివకృష్ణ, అనూప్‌రెడ్డి, హబీబ్ అహ్మద్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ హామీల అమలుపై ఎంపీడీవోకు బీఆర్ఎస్ వినతి పత్రం ,

**ఎండపల్లి, సెప్టెంబరు 7,,ప్రజా జ్యోతి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎండపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాలతో కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, రైతుభరోసా, పంటలకు బోనస్, రైతు కూలీలకు రూ.12 వేలు, నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు, విద్యార్థులకు విద్యా భరోసా, అర్హులకు రూ.4 వేల పింఛన్ అందించాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ తదితర డిక్లరేషన్లను అమలు చేయాలని కోరారు. గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు సింహాచలం జగన్ , గౌరి చిరంజీవి తాజా మాజీ ఎంపిటీసీలు సర్పంచులు బిఆర్ఎస్ నేతలు ,కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.




# సన్న వడ్ల రైతులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

## - మండల వ్యవసాయాధికారి పి.జ్యోతి

**కొడిమ్యాల, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి):**

సన్న వడ్లు పండించిన ప్రతి రైతు ఈ నెల 10లోగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి.జ్యోతి సూచించారు. సోమవారం మండల కేంద్రంతో పాటు పూడూరు,చెప్యాల గ్రామాల్లో ఏఈఓలు రైతుల నుంచి డిక్లరేషన్ పత్రాలు స్వీకరించారు.విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్ వద్ద పట్టాదారు పాస్‌బుక్, ఫోన్ నంబర్ అందించి విత్తన నమోదు చేసుకోవాలని తెలిపారు. సొంత విత్తనాలు లేదా వ్యవసాయ పరిశోధన స్థానాల్లో కొనుగోలు చేసిన విత్తనాలను వినియోగించిన రైతులు స్వీయ ధ్రువీకరణ పత్రాన్ని ఏఈఓలకు అందజేయాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న సన్న వడ్ల బోనస్ పొందాలని కోరారు.





# రైతాంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## - ప్రజావాణిలో భారతీయ కిసాన్ సంఘ్ వినతి

## కరెంట్, ఎరువుల కొరతతో దిగుబడులు తగ్గే ప్రమాదం...

## పంటల బీమా అమలు చేయాలని డిమాండ్

**మల్లాపూర్, సెప్టెంబర్ 07 ప్రజాజ్యోతి**

రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలను తక్షణమే పరిష్కరించి అన్నదాతలను అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజావాణి కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వ్యవసాయ రంగానికి సరైన సమయానికి విద్యుత్ సరఫరా కాకపోవడంతో పంటలకు నీరందక ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. మరోవైపు పంటలు వేసి నెలలు గడుస్తున్నా మార్కెట్లలో ఎరువుల కొరత తీవ్రంగా వేధిస్తోందని, అవసరమైన యూరియా, డీఏపీ తదితర ఎరువులు సకాలంలో దొరకక రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. సమయానికి ఎరువులు అందకపోతే పంట ఎదుగుదల మందగించి, దిగుబడి గణనీయంగా పడిపోయి రైతులు భారీగా నష్టపోయే ఆస్కారం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అందువల్ల ప్రభుత్వం, సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి రైతులకు నిరంతర నాణ్యమైన విద్యుత్‌తో పాటు అవసరమైన ఎరువులను సకాలంలో అందుబాటులో ఉంచాలని




కోరారు. అదేవిధంగా ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల కారణంగా నష్టపోయే రైతులకు అండగా ఉండేందుకు పంటల బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి పంట నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులు కాసార భూమరెడ్డి, మండల అధ్యక్షులు కళ్లెం మైపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పోచంపల్లి చిన్న రమేష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మొరాపు గంగారాజం, డబ్బా రమేష్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు ఏనుగు ఆనంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ కోతలతో ఎస్సీ కాలనీ విలవిల!

## – అధిక లోడుతో తరచూ విద్యుత్ అంతరాయం..

## – అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు

**ఎండపల్లి, సెప్టెంబర్ 7 ప్రజాజ్యోతి**

మండలంలోని గుల్లకోట ఎస్సీ కాలనీలో తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోతుండటంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొంతకాలంగా ఈ సమస్య కొనసాగుతున్నా సంబంధిత అధికారులు శాశ్వత పరిష్కారం చూపడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఉన్న ఓవాటర్ ప్లాంట్ విద్యుత్ కనెక్షన్ లైన్ కాలనీలోని విద్యుత్ కనెక్షన్ లైన్ కు కలపడంతో అధిక లోడ్ ఏర్పడి తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో కరెంట్ పోతే తెల్లవారుజాము వరకు సరఫరా పునరుద్ధరణ కాకపోవడంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వాపోతున్నారు.ఈ సమస్యను పలుమార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధిక లోడ్‌కు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేసి, తరచూ ఏర్పడుతున్న అంతరాయాలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.ఇదిలా ఉండగా. ఇటీవల మండల అభివృద్ధిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలోనూ పలు గ్రామాల సర్పంచులు విద్యుత్ అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి, అయినప్పటికీ అధికారుల తీరులో మార్పు కనిపించడం లేదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా



అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేస్తామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు.

# ప్రజావాణికి కానరాని స్పందన ?

## - మండల వ్యాప్తంగా 4 అర్జీలు స్వీకరణ,

**ఎండపల్లి, సెప్టెంబరు 7, ప్రజా జ్యోతి**

ప్రజా సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఎండపల్లి మండలంలో ఆశించిన స్థాయిలో స్పందన కనిపించలేదు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో డి.కృపాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణికి కేవలం నాలుగు దరఖాస్తులు మాత్రమే అందాయి. ప్రజా ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల్ని త్వరితగతిన పరిష్కరించాలని ఉద్దేశంతో ఇటీవల మండల స్థాయిలో కూడా ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం విదితమే,మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజావాణి వేదికను వినియోగించుకోవాల్సి ఉన్నప్పటికీ.. దరఖాస్తుల సంఖ్య తక్కువగా ఉండటం చర్చనీయాంశంగా మారింది. ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలకు తగినంత అవగాహన లేకపోవడమా. ఏదైనా కారణమా సందిగ్ధంగా మారింది,ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి గురించి గ్రామస్థులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తే మరింత మంది తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసే అవకాశం ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు వచ్చిన నాలుగు దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి




త్వరితగతిన పరిష్కరించాలని ఎంపీడీవో ఆదేశించారు. ప్రజావాణి ఉద్దేశం నెరవేరాలంటే కార్యక్రమం నిర్వహించడం మాత్రమే కాకుండా.. ప్రజలకు దాని ప్రయోజనాలపై అవగాహన కల్పించి, సమస్యల పరిష్కారానికి నమ్మకం కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి నాలుగు దరఖాస్తులు

**కొడిమ్యాల,సెప్టెంబర్ 7,(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం నాలుగు దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ స్వరూప తెలిపారు.సోమవారం ఉదయం10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించిన కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ, నీటి పారుదల శాఖలకు సంబంధించిన సమస్యలపై దరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.




# మల్లాపూర్ పంచాయతీకి ‘బాడీ ఫ్రీజర్’ వితరణ:

## - స్వర్గీయ నిమిషకవి సారంగం జ్ఞాపకార్థం కుమారుడు రాజేష్ అందజేత

**మల్లాపూర్: సెప్టెంబర్ 07 ప్రజాజ్యోతి**

గ్రామ ప్రజల అత్యవసర సౌకర్యార్థం కీ.శే. స్వర్గీయ నిమిషకవి సారంగం గారి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు నవ తెలంగాణ రిపోర్టర్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ నిమిషకవి రాజేష్ గారు మల్లాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఒక ‘బాడీ ఫ్రీజర్’ను వితరణగా అందజేశారు. పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దల సమక్షంలో ఆయన ఈ ఫ్రీజర్‌ను పంచాయతీ వర్గాలకు అధికారికంగా అప్పగించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మరియు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, గ్రామంలో ఎవరైనా వ్యక్తి మృతి చెందినప్పుడు దూర ప్రాంతాల్లో ఉండే బంధువులు, కుటుంబ సభ్యులు చేరుకునేంతవరకు మృతదేహాన్ని భద్రపరచడానికి గతంలో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని గుర్తు చేసుకున్నారు. అత్యవసర సమయాల్లో ఇతర ప్రాంతాల నుండి ఫ్రీజర్‌ను తెప్పించుకోవడానికి గ్రామ ప్రజలు ఎంతో ప్రయాస పడాల్సి వచ్చేదని పేర్కొన్నారు. ఇప్పుడు నిమిషకవి రాజేష్ గారు పంచాయతీకి శాశ్వత ప్రాతిపదికన ఈ బాడీ ఫ్రీజర్‌ను సమకూర్చడం ద్వారా గ్రామంలోని ఆ పెద్ద లోటు తీరిందని సంతోషం వ్యక్తం చేశారు.
తండ్రిపై ఉన్న ప్రేమాభిమానాలతో పాటు సమాజం పట్ల బాధ్యతను



చాటుకుంటూ, గ్రామ ప్రజలకు నిరంతరం ఉపయోగపడే ఈ సదుపాయాన్ని వితరణ చేసిన నిమిషకవి రాజేష్ గారిని గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు మరియు గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాజ హితం కోసం ఇలాంటి సేవా దృక్పథంతో ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నిజామాబాద్ జోన్ డీజీఎం సురేష్, నిర్మల్ డివిజన్ డిఎం రవి, మెట్పల్లి బ్రాంచ్ మేనేజర్ నరేష్, గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఉపసర్పంచ్ గడ్డం సోమారెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ మరియు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 420 హామీలు, 6 గ్యారంటీలు అమలు చేయాలి

## - మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల అనుచిత ప్రవర్తనను ఖండిస్తూ మెట్‌పల్లిలో బీఆర్ఎస్ ధర్నా

**మెట్‌పల్లి, సెప్టెంబర్ 7, ప్రజా జ్యోతి :**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మెట్‌పల్లి పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ)కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, పేదలు, వృద్ధులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.అలాగే హైదరాబాద్‌లో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డిల పట్ల పోలీసులు అనుచితంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసుల తీరు సరికాదని, ఇలాంటి చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారుసాయిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, ఆకుల ప్రవీణ్, మొరపు తేజ, పురుషోత్తం, జియా, విష్ణు, రాజాగౌడ్, తిరుపతిరెడ్డి, కొండ్లేపు శ్యామ్, సుధాకర్ గౌడ్, శ్రీనివాస్, ప్రణయ్, హరీష్, సత్యం, హనుమాన్లు, నరేందర్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.






# డాక్టర్ అమరేశ్వర్ మాతృమూర్తికి విద్యాసాగర్ రావు నివాళి

**మెట్ పల్లి, సెప్టెంబర్ 7, ప్రజాజ్యోతి:**



మీనాక్షి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అమరేశ్వర్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో సోమవారం జగిత్యాలలోని వారి స్వగృహానికి జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు వెళ్లారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం డాక్టర్ అమరేశ్వర్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నత్తి రాజ్‌కుమార్, బీఆర్ఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఒజ్జెల శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రూ.9.51 లక్షల చెక్కు అందించిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ.

## ప్రీమియం కట్టిన ఐదు నెలలకే అందిన బీమా పరిహారం

**మల్లాపూర్: సెప్టెంబర్ 07 ప్రజాజ్యోతీ**

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్న ఐదు నెలల్లోనే పాలసీదారుడు మృతి చెందగా,సంస్థ నిబంధనల మేరకు నామినీకి రూ. 9.51 లక్షల బీమా పరిహారాన్ని అందజేశారు. మండల కేంద్రానికి చెందిన నిమిషకవి సారంగం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో పాలసీ తీసుకుని ఒకే ప్రీమియం చెల్లించారు. అనంతరం గుండెపోటుతో సహజ మరణం చెందారు. ఈ నేపథ్యంలో పాలసీ నిబంధనల ప్రకారం రూ. 9,51,000 బీమా మొత్తానికి సంబంధించిన చెక్కును నామినీ నిమిషకవి రాజేష్‌కు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నిజామాబాద్ జోన్ డీజీఎం సురేష్ అందజేశారు. గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఉపసర్పంచ్ గడ్డం సోమారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మల్ డివిజన్ డీఎం రవి,మెట్‌పల్లి బ్రాంచ్ మేనేజర్ నరేష్, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు రాజేష్, గణేష్, సేల్స్ మేనేజర్లు సాయందర్, కృష్ణ, కిసాన్ సెల్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎల్లాల జలపతిరెడ్డి,బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్,జూనియర్ అసిస్టెంట్ మనోహర్‌రెడ్డి, బిల్ కలెక్టర్ జగన్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# కాలుష్యంతో నిండుకున్న జిమ్ పరిసరాలు

## - ప్లాస్టిక్ వ్యర్థాలు.. దుర్వాసనతో ఇబ్బందులు

## - జిమ్‌కు వెళ్లేదెలా? చేసేదెలా? అంటూ గ్రామస్తుల ఆగ్రహం

**ఎండపల్లి, సెప్టెంబరు 7, ప్రజా జ్యోతి**

మండలంలోని గుల్లకోట గ్రామంలో ఏర్పాటు చేసిన జిమ్ పరిసరాలు అపరిశుభ్రతకు నిలయంగా మారాయి. జిమ్ చుట్టూ ప్లాస్టిక్ వ్యర్థాలు,





చెత్తాచెదారం పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో వ్యాయామం చేసేందుకు జిమ్‌కు వచ్చే గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు జిమ్‌కు వస్తే.. పరిసరాల్లోని కాలుష్యం, దుర్వాసనతో ఇబ్బందులు పడాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిమ్ ఏర్పాటు చేసిన అధికారులు దాని పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి జిమ్ పరిసరాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను తొలగించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా ఏఐటీయూసీ రాష్ట్ర 4వ మహాసభలు

## - ఏఐటీయూసీని జిల్లా అధ్యక్షుడు ఎశమేని గణేష్

**మెట్ పల్లి, సెప్టెంబర్ 7,ప్రజా జ్యోతి:**

కరీంనగర్ పట్టణంలో నిర్వహిస్తున్న ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలకు జగిత్యాల జిల్లా నుంచి కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు, వివిధ రంగాల కార్మిక సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు భారీగా తరలివచ్చారు. జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షుడు ఎశమేని గణేష్, ప్రధాన కార్యదర్శి ఎం.డి. ముక్రం ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ రంగాలకు చెందిన కార్మికులు మహాసభల్లో పాల్గొన్నారు. భవన నిర్మాణ కార్మికులు, బీడీ కార్మికులు, మున్సిపల్ కార్మికులు, హమాలీలు, అంగన్‌వాడీ సిబ్బంది, మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, నేషనల్ హెల్త్ స్కీం సిబ్బంది, ఆశా వర్కర్లు, సివిల్ సప్లయ్ తదితర రంగాలకు చెందిన కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మహాసభల్లో కార్మికుల హక్కుల పరిరక్షణ, కనీస వేతనాల అమలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణపై మహాసభలు దిశానిర్దేశం చేయనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షుడు ఎశమేని గణేష్ మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లాలో ఏఐటీయూసీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. జిల్లాలోని అన్ని రంగాల కార్మికులను ఐక్యంగా సంఘటితం చేసి, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని




తెలిపారు. కార్మిక వర్గ సమస్యలపై ఐక్య ఉద్యమాలను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర మహాసభలు దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బీడీ కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు ఎం.డి. మౌలానా, జిల్లా గౌరవాధ్యక్షుడు సుతారి రాములు, కోశాధికారి ఎం. సాయిశ్వరి, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. ఉస్మాన్, హమాలీ సంఘం ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్, అంగన్‌వాడీ జిల్లా కార్యదర్శి కొక్కుల శాంత, యెన్నం రాధ, మిడ్‌డే మీల్స్ నాయకురాలు కె. సరస్వతి, రజాక్, బీడీ కార్మిక సంఘం నాయకులు అందే వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరానగర్‌లో మొక్కల పంపిణీ

**మెట్‌పల్లి, సెప్టెంబర్ 7, ప్రజా జ్యోతి :**

మెట్‌పల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఇందిరానగర్ 3వ వార్డులో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బర్ల సూరి, బర్ల వంశీఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కల పెంపకం ద్వారా పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ అధ్యక్షుడు లంక శ్రీకాంత్, ఎర్ర మణిదీప్, తాండ్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అదనపు రుసుములు వసూలు చేస్తే ఊరుకునేది లేదు!

- మీ-సేవ, ఆన్‌లైన్ సెంటర్లపై తహసీల్దార్ కృష్ణ చైతన్య కీలక ప్రకటన
- ప్రభుత్వం నిర్దేశించిన రుసుము మాత్రమే చెల్లించాలి..
- అధికంగా వసూలు చేస్తే నేరుగా తహసీల్దార్ కార్యాలయానికి ఫిర్యాదు చేయండి
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..
- అదనపు వసూళ్లపై అధికారుల దృష్టికి తీసుకురావాలి

**కోరుట్ల, సెప్టెంబర్ 07 ప్రజాజ్యోతి**

కోరుట్ల మండల, పట్టణ ప్రజలకు తహసీల్దార్ కృష్ణ చైతన్య కీలక సూచన చేశారు. వివిధ రకాల ధృవీకరణ పత్రాల కోసం మీ-సేవ కేంద్రాలు, ఆన్‌లైన్ సెంటర్లలో దరఖాస్తు చేసుకునే సమయంలో ప్రభుత్వం నిర్దేశించిన రుసుము కంటే అదనంగా డబ్బులు వసూలు చేస్తే వెంటనే తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించి ఫిర్యాదు చేయాలని స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ కృష్ణ చైతన్య విడుదల చేసిన ప్రెస్‌నోట్‌లో ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ సేవలను పొందే సమయంలో నిర్ణయించిన రుసుమును మాత్రమే చెల్లించాలని, అదనంగా ఎలాంటి మొత్తాన్ని చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు.









**- నిర్దిష్ట రుసుము మాత్రమే చెల్లించాలి**

వివిధ ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకునే ప్రజలు మీ-సేవ, ఆన్‌లైన్ సెంటర్లలో ప్రభుత్వం నిర్ణయించిన రుసుము వివరాలను తెలుసుకుని చెల్లించాలని తహసీల్దార్ సూచించారు. నిర్దేశిత రుసుము కంటే ఎక్కువ మొత్తాన్ని ఎవరైనా వసూలు చేస్తే ప్రజలు ఆ విషయాన్ని నిర్లక్ష్యం చేయకుండా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభంగా, పారదర్శకంగా అందేలా అధికారులు పర్యవేక్షిస్తున్నారని కృష్ణ చైతన్య పేర్కొన్నారు.

**అదనంగా వసూలు చేస్తే నేరుగా ఫిర్యాదు**

మీ-సేవ లేదా ఆన్‌లైన్ సెంటర్లలో దరఖాస్తు చేసుకునే సమయంలో నిర్దిష్ట రుసుము కంటే అదనంగా డబ్బులు వసూలు చేసిన ఘటన ఎదురైతే బాధితులు నేరుగా తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించి ఫిర్యాదు చేయాలని కృష్ణ చైతన్య స్పష్టం చేశారు. అదనపు వసూళ్లకు సంబంధించిన వివరాలను అధికారుల దృష్టికి తీసుకువస్తే, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు తమకు ఎదురయ్యే ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

ప్రభుత్వ ధృవీకరణ పత్రాలు, ఇతర సేవల కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని తహసీల్దార్ కృష్ణ చైతన్య సూచించారు. నిర్దేశిత రుసుము ఎంత అనేది తెలుసుకుని, దానికి అనుగుణంగానే చెల్లింపులు చేయాలని తెలిపారు. అధికారిక రుసుముకు మించి ఎవరైనా అదనపు మొత్తాన్ని డిమాండ్ చేస్తే వెంటనే తహసీల్దార్ కార్యాలయానికి సమాచారం అందించాలని కోరారు.

**- పారదర్శక సేవలే లక్ష్యం**

ప్రజలకు ప్రభుత్వ సేవలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా చర్యలు తీసుకుంటున్నామని తహసీల్దార్ కృష్ణ చైతన్య తెలిపారు. మీ-సేవ, ఆన్‌లైన్ కేంద్రాల్లో అదనపు రుసుముల వసూళ్లకు అవకాశం లేకుండా ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని కోరారు. ప్రజలు అదనపు రుసుములు చెల్లించకుండా అప్రమత్తంగా ఉండడంతో పాటు, ఎక్కడైనా అధికంగా వసూలు చేస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని తహసీల్దార్ కృష్ణ చైతన్య పేర్కొన్నారు




# ఉచిత శిక్షణతో ఉపాధి బాట.. 19 మంది యువతుల ఎంపిక

**రాయికల్, సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)**

రాయికల్ పట్టణంలోని చిన్నజీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో జీఎంఆర్,ప్రతిమ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హోమ్ ఎయిడ్ హెల్త్ కోర్సులో శిక్షణ పొందుతున్న 19 మంది నిరుద్యోగ యువతులను వరంగల్‌లోని ప్రతిమ క్యాన్సర్ ఆసుపత్రిలో ఉద్యోగ శిక్షణకు ఎంపిక చేసినట్లు ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి తెలిపారు. ఎంపికైన వారికి 45 రోజుల పాటు ఆసుపత్రిలో ఉద్యోగ శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ అనంతరం అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రఘుపతి తెలిపారు.

# కోరుట్ల రోడ్లపై ఆక్రమణల జోరు.. పాదచారులకు తప్పని ఇబ్బందులు!

- ఫుట్‌పాత్‌లు మాయమై.. రోడ్లపైనే ప్రజల నడక
- షాపుల ముందు అద్దె బండ్లు.. - పూల దుకాణాలతో ఆక్రమణలు- హోటళ్ల కిచెన్‌లు సైతం ఫుట్‌పాత్‌లపైనే..
- రోడ్లపై పార్కింగ్‌తో ప్రమాదాలకు అవకాశం
- ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని ఆర్డీఓకు వినతిపత్రం












**కోరుట్ల, సెప్టెంబర్ 07 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలోని ప్రధాన రహదారులు, ఫుట్‌పాత్‌లు క్రమంగా ఆక్రమణలకు గురవుతుండటంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జాతీయ చిరు వ్యాపారాల అధ్యక్షులు శాహెద్ మొహమ్మద్ షేక్ ఆందోళన వ్యక్తం చేశారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించి షాపుల సామగ్రి, అద్దె బండ్లు, పూల దుకాణాలు, తాత్కాలిక వ్యాపారాలు ఏర్పాటు చేయడంతో ప్రజలు రోడ్డుపైనే నడవాల్సిన దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ సమస్యపై తక్షణమే స్పందించి పట్టణంలో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి ఆక్రమణలను తొలగించాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు. ఆయన వెంట ఎం.ఏ. జాను, కుమార్, రఫీ తదితరులు ఉన్నారు.

## - ఫుట్‌పాత్‌లు ఎక్కడున్నాయో వెతుక్కోవాల్సిన పరిస్థితి

కోరుట్ల పట్టణంలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లు ప్రస్తుతం వ్యాపార కార్యకలాపాలకు వేదికలుగా మారుతున్నాయని శాహెద్ మొహమ్మద్ షేక్ తెలిపారు. ముఖ్యంగా ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉందన్నారు. షాపుల ముందు ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వస్తువులు, బోర్డులు, ఇతర సామగ్రిని ఏర్పాటు చేయడంతో పాటు అదనంగా అద్దె బండ్లు, పూల దుకాణాలు, తాత్కాలిక వ్యాపార కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. దీంతో పాదచారులు ఫుట్‌పాత్‌లపై నడవలేక నేరుగా ప్రధాన రహదారిపైకి రావాల్సి వస్తోందని పేర్కొన్నారు. ప్రజల కోసం నిర్మించిన ఫుట్‌పాత్‌లు ప్రజలకు అందుబాటులో లేకపోవడం పట్టణ పాలనలోని లోపాలను ప్రతిబింబిస్తోందని ఆయన అన్నారు.

## - హోటళ్ల కిచెన్‌లు కూడా ఫుట్‌పాత్‌లపైనే!

పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో హోటళ్ల నిర్వాహకులు తమ వ్యాపార కార్యకలాపాలను ఫుట్‌పాత్‌ల వరకు విస్తరించారని శాహెద్ మొహమ్మద్ షేక్ ఆరోపించారు. కొన్ని చోట్ల కిచెన్‌లకు సంబంధించిన ఏర్పాట్లు సైతం ఫుట్‌పాత్‌లపై కనిపిస్తున్నాయని తెలిపారు. వంట సామగ్రి, ఇతర వస్తువులు ఫుట్‌పాత్‌లపై ఉంచడంతో ప్రజలకు నడిచే మార్గం మరింత కుంచించుకుపోతోందన్నారుఫుట్‌పాత్‌లను పూర్తిగా ఖాళీ చేయించి పాదచారులకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని కోరారు.

## - రోడ్డుపైనే పార్కింగ్.. పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య

ఫుట్‌పాత్‌లు ఆక్రమణలకు గురికావడంతో పాదచారులు రోడ్డుపైకి రావడం, మరోవైపు వాహనదారులు రోడ్లపైనే వాహనాలను నిలిపివేయడం వల్ల ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమవుతోందని ఆయన తెలిపారు. ఇరుకైన రహదారులపై ఒకవైపు వాహనాలు, మరోవైపు పాదచారులు ప్రయాణించాల్సి రావడంతో చిన్నపాటి పొరపాటు జరిగినా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు, విద్యార్థులు రోడ్లపై నడిచే సమయంలో ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## - ఆక్రమణలతో చిరు వ్యాపారులకూ ఇబ్బందులే

రోడ్లు, ఫుట్‌పాత్‌లపై ఇష్టానుసారంగా ఏర్పాటవుతున్న తాత్కాలిక వ్యాపారాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగడమే కాకుండా, నిబంధనలను పాటిస్తూ వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని శాహెద్ మొహమ్మద్ షేక్ తెలిపారు. చిరు వ్యాపారుల జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా, మరోవైపు ప్రజలకు అసౌకర్యం కలగకుండా అధికారులు ఒక సమగ్ర విధానాన్ని రూపొందించాలని కోరారు. అవసరమైన చోట ప్రత్యామ్నాయ వ్యాపార స్థలాలను గుర్తించి, రోడ్లు మరియు ఫుట్‌పాత్‌లను మాత్రం ప్రజల రాకపోకలకు పూర్తిగా అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు.

## - అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

కోరుట్ల పట్టణంలోని ప్రధాన రహదారులు, ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసరాలు, రద్దీ ప్రాంతాలు, ఫుట్‌పాత్‌లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని శాహెద్ మొహమ్మద్ షేక్ కోరారు. షాపుల ముందు ఏర్పాటు చేసిన అద్దె బండ్లు, పూల దుకాణాలు, తాత్కాలిక షాపులు, ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన ఇతర వ్యాపారాలు, హోటళ్ల కిచెన్‌లు తదితర అంశాలను పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## - తొలగింపుతో సరిపోదు.. పునరాక్రమణలకు అడ్డుకట్ట వేయాలి

ఫుట్‌పాత్‌లు, రోడ్లపై ఆక్రమణలను తొలగించిన అనంతరం అవి మళ్లీ ఆక్రమణలకు గురికాకుండా సంబంధిత శాఖలు నిరంతరం పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఒకసారి ఆక్రమణలు తొలగించి మళ్లీ యథావిధిగా వ్యాపారాలు కొనసాగితే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదని అన్నారు. అందువల్ల మున్సిపల్, రెవెన్యూ, ట్రాఫిక్ తదితర సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## - ప్రజల నడకకు ఫుట్‌పాత్‌లు.. వ్యాపారాలకు కాదు

ఫుట్‌పాత్‌లు పాదచారుల సురక్షిత రాకపోకల కోసం ఏర్పాటు చేసినవని, వాటిని ఇతర అవసరాలకు వినియోగించడం వల్ల ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడుతుందని శాహెద్ మొహమ్మద్ షేక్ అన్నారు. కోరుట్ల పట్టణం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో రోడ్ల విస్తరణ, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సమస్యల పరిష్కారం, ఫుట్‌పాత్‌ల పరిరక్షణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా చిరు వ్యాపారులకు కూడా న్యాయం జరిగేలా శాశ్వత పరిష్కారం చూపాలని, ఫుట్‌పాత్‌లను తిరిగి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అధికారులను కోరారు.

# ప్రజా సేవే పరమావధి.. ఉద్యమమే ఊపిరి...

- ఎప్పుడు ప్రతిపక్షమే... ఆయన మాత్రం ప్రజల పక్షం..
- గంట రాములు యాదవ్ పాతికేళ్ల రాజకీయ ప్రస్థానం
- గెలుపు తప్ప ఓటమి ఎరగని నాయకుడు..!
- సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీగా పదవులకే వన్నెతెచ్చిన నేత
- బీసీ నాయకత్వాన్ని పటిష్టం చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ
- అసెంబ్లీలో "గంట" మోగించేందుకు ముందుకు..
- ప్రజల అండతో గంట రాములు యాదవ్ 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానం




**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 6, ప్రజా జ్యోతి**

ఆయన నిత్యం ప్రజల గురించి ఆలోచిస్తాడు. వారి సమస్యల గురించి పోరాడుతుంటాడు. పాతికేళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ పదవుల్లో ఉన్న ఆయన ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ, ప్రజల గొంతుకగా మారి వారి కోసం ఉద్యమాలు చేస్తాడు. గెలుపు తప్ప ఓటమి ఎరుగని నాయకుడు ఆయన. సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ పదవులను అలంకరించిన ఆయన ఆ పదవులకే వన్నెతెచ్చాడు.ఆయనే మన అందరి నోళ్లలో ఎప్పుడూ ఉండే ఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన గంట రాములు యాదవ్. యాదవ సామాజిక వర్గానికి చెందిన గంట రాములు యాదవ్ బీసీ నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు తన వంతు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇప్పుడు బీసీ బిడ్డగా తెలంగాణ శాసనసభలో తన "గంట" మోగించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న ఆయన పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులను కోరుతున్నారు.

### ప్రజల కోసం ఆలోచనే.. ప్రజా సేవకు పునాది

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం హరిపురం గ్రామంలో జన్మించిన గంట రాములు యాదవ్ చిన్ననాటి నుంచే సామాజిక స్పృహ, రాజకీయ ఆసక్తితో ఎదిగారు. ఆయన తండ్రి వార్డు సభ్యుడిగా ప్రజా జీవితంలో ఉండటం కూడా ఆయనపై ప్రభావం చూపింది. ప్రజలతో మమేకం కావడం, గ్రామ సమస్యలను అర్థం చేసుకోవడం, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం ఎలా ఉండాలో చిన్ననాటి నుంచే గమనించారు.అయితే ఆయన రాజకీయ ప్రయాణం కేవలం రాజకీయ కుటుంబ నేపథ్యంతో వచ్చిన వారసత్వ ప్రయాణం కాదు. స్వయంగా ప్రజల్లోకి వెళ్లి, వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం పోరాడుతూ తనకంటూ ఒక ప్రత్యేక ప్రజా బలాన్ని నిర్మించుకున్నారు.

### ఎప్పుడూ ప్రతిపక్షమే.. కానీ ప్రజల పక్షమే..

రాజకీయాల్లో అధికార పార్టీకి దగ్గరగా ఉంటే నిధులు, పదవులు, అభివృద్ధి పనులు సులభంగా సాధ్యమవుతాయనే అభిప్రాయం ఉంటుంది. కానీ గంట రాములు యాదవ్ రాజకీయ ప్రస్థానం దీనికి భిన్నమైనది.అధికారంలో ఎవరు ఉన్నా.. ప్రజల సమస్య విషయంలో మాత్రం ఆయన తన గళాన్ని వినిపిస్తూ వచ్చారు. ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నించాల్సిన సందర్భంలో ప్రశ్నించడం, సమస్య పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన సమయంలో ప్రజలను సమీకరించడం ఆయన రాజకీయ శైలిగా మారింది.అధికారం తన వెంట లేకపోయినా.. ప్రజలు తన వెంట ఉంటే చాలని భావించే నాయకత్వమే ఆయనది.

### గెలుపు తప్ప ఓటమి ఎరగని నాయకుడు..!

ఒక నాయకుడి రాజకీయ బలం కేవలం ఎన్నికల ఫలితాల్లోనే కనిపించదు. ఎన్నికల తర్వాత కూడా ప్రజల మధ్య నిలబడగలగడంలో ఉంటుంది. గంట రాములు యాదవ్ విషయంలో ప్రజలతో ఉన్న నిరంతర అనుబంధమే ఆయనకు ప్రధాన బలంగా నిలిచింది.

పాతికేళ్లకు పైగా ప్రజా జీవితంలో కొనసాగుతూ వివిధ పదవుల్లో ప్రజల మన్ననలు పొందడం ఆయన రాజకీయ ప్రస్థానంలో ప్రత్యేకత. గెలుపు ద్వారా పదవి పొందడమే కాకుండా.. ఆ పదవిని ప్రజలకు ఉపయోగపడేలా నిర్వహించడమే తన బాధ్యతగా భావించారు.

### సర్పంచ్.. ఎంపీటీసీ.. ఎంపీపీ.. జడ్పీటీసీ.. పదవులకే వన్నె..

గ్రామస్థాయి నుంచి ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం క్రమంగా వివిధ ప్రజాప్రతినిధి పదవుల వరకు సాగింది. సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేందుకు కృషి చేశారు.ప్రజాప్రతినిధి పదవి అంటే అధికారాన్ని అనుభవించడం కాదని.. ప్రజలకు అందుబాటులో ఉండి వారి అవసరాలను నెరవేర్చే బాధ్యత అని భావించారు. అందుకే తాను చేపట్టిన ప్రతి పదవికి తనదైన ముద్ర వేసుకున్నారు.

### ఉద్యమమే ఊపిరి.. ప్రజా సమస్యలే ఎజెండా..

గంట రాములు యాదవ్ రాజకీయ జీవితాన్ని ఉద్యమాల ప్రస్తావన లేకుండా చెప్పడం అసంపూర్ణమే. ప్రజారోగ్యం, సాగునీరు, విద్యుత్, రైతు సమస్యలపై అనేక సందర్భాల్లో ఉద్యమాలు నిర్వహించారు.

2007లో ఎల్. రామిరెడ్డి ఆసుపత్రి సమస్యపై ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి వేలాది మందితో ర్యాలీ నిర్వహించడం ఆయన పోరాట పటిమకు నిదర్శనంగా నిలిచింది. ఈ ఉద్యమంలో కేసులు ఎదురైనా వెనక్కి తగ్గకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలనే డిమాండ్‌తో పోరాటం కొనసాగించారు.

### రైతు సమస్యపై పోరాటం.. నీటి కోసం ఆందోళన...

రైతుకు నీరు ఉంటేనే పంట.. పంట ఉంటేనే గ్రామీణ జీవితం అనే వాస్తవాన్ని గుర్తించిన గంట రాములు యాదవ్ రైతు సమస్యలపై అనేక పోరాటాలు చేశారు.ఎస్ఆర్ఎస్పీ కాలువలకు నీరు, చెరువుల్లో నీటి నిల్వలు, సాగునీరు, విద్యుత్ సరఫరా వంటి అంశాలపై రైతుల తరఫున గళమెత్తారు. ఈ క్రమంలో కేసులు ఎదురైనా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగారు.తెలంగాణ ఉద్యమంలోనూ తనదైన ముద్రతెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ గంట రాములు యాదవ్ చురుకైన పాత్ర పోషించారు. రైల్ రోకో వంటి కార్యక్రమాల్లో పాల్గొని కేసులు ఎదుర్కొన్నారు.ఉద్యమాన్ని కేవలం నినాదాలకే పరిమితం చేయకుండా ప్రజల ఆకాంక్షలకు రాజకీయ స్వరం ఇవ్వాలనే ఆలోచనతో తెలంగాణ సాధన కోసం తనవంతు పాత్ర పోషించారు.

### పదవి అంటే అధికారం కాదు.. అభివృద్ధికి అవకాశం..

ఎంపీపీగా ఉన్న సమయంలో ఓదెల మండల అభివృద్ధికి అవసరమైన నిధులు, పనులు తీసుకురావడానికి కృషి చేశారు. విద్యా రంగానికి కూడా ప్రాధాన్యత ఇచ్చారు. ఓదెలలో కస్తూర్బా పాఠశాల నిర్మాణానికి చేసిన కృషి ఆయన అభివృద్ధి దృక్పథానికి ఉదాహరణగా నిలుస్తుంది.అలాగే చెరువుల అభివృద్ధి, పునరుద్ధరణపై ముందుగానే దృష్టి పెట్టారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు నీటి వనరులే ఆధారమని గుర్తించి వాటి పరిరక్షణపై దృష్టి సారించారు.

### బీసీ నాయకత్వాన్ని పటిష్టం చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ..

యాదవ సామాజిక వర్గానికి చెందిన గంట రాములు యాదవ్ బీసీ వర్గాల రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక గౌరవం, యువతకు అవకాశాల కోసం తనవంతు కృషి చేస్తున్నారు.బీసీ నాయకత్వం బలోపేతం కావాలంటే గ్రామస్థాయి నుంచి రాజకీయ చైతన్యం పెరగాలని భావిస్తూ బీసీ వర్గాలతో మమేకమవుతున్నారు. వారి సమస్యలను రాజకీయ చర్చలోకి తీసుకురావడానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.

- దొమ్మటి రాజేష్

# పంచాయతీ కార్యదర్శి విధులకు ఆటంకం.. కేసు నమోదు

**కొడిమ్యాల, సెప్టెంబరు 7,(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి విధులకు ఆటంకం కలిగించి దుర్భాషలాడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్‌కుమార్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. కొడిమ్యాల పంచాయతీ కార్యదర్శి శనిగరపు రాధ విధులు నిర్వహిస్తుండగా అదే గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ సలీముద్దీన్ ఆటంకం కలిగించడంతో పాటు దుర్భాషలాడాడు. దీంతో రాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.




# రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బీఆర్ఎస్ వినతి

**రాయికల్, సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)**



ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయాలని రాయికల్ బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వైఫల్యాలను నిరసిస్తూ రాయికల్ మండల, పట్టణ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్‌కుమార్, మండల, పట్టణ కో-ఆర్డినేటర్ తురగ శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు రత్నాకర్‌రావు, మహేష్‌గౌడ్, సర్పంచ్ గుమ్మడి సంతోష్, ఉపసర్పంచ్ సుధీర్‌రెడ్డితో పాటు మహేశ్వర్‌రావు, చింతలపెల్లి గంగారెడ్డి, జకిలేటి హరీష్‌రావు, కన్నక మహేందర్, రాజేందర్‌గౌడ్, రమాపతిరావు, మండ రమేష్, ఎనుగంటి రవి, రాజేశ్వర్‌రావు, కోలరాజు, కునుమల్ల రాజం, తిరుపతిరావు, ముంజాజ్, రాంప్రసాద్, తలారి రమేష్, సుతారి తిరుపతి, సాగర్, గంగమల్లయ్య,సత్యనారాయణ, భుక్యలక్ష్మి, బుజ్జక్క, సోహైల్, నవీన్, జగతిరెడ్డి, లక్ష్మణ్, రవిగౌడ్, శ్రీను నాయక్, వినోద్, అస్లాం, బట్టు రంజిత్, కంది రంజిత్, మంగిలాల్, ముజాహిత్, గంగాధర్ తదితరులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి

## - భద్రత, బందోబస్తు కోసమే ఆన్‌లైన్ నమోదు- డీజేలు, మద్యం, జూదం, టపాసులకు నో..

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

## - కోరుట్ల సీఐ కె. లక్ష్మీనారాయణ సూచనలు

**కోరుట్ల, సెప్టెంబర్ 07 ప్రజాజ్యోతి**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు పోలీసు శాఖ సూచించిన అన్ని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరుట్ల సీఐ కె. లక్ష్మీనారాయణ సూచించారు. గణేష్ మండపాల ఏర్పాటుకు ముందుగానే పోలీసులకు సమాచారం అందించి, ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా మండపాల వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. గణేష్ మండపాల ఆన్‌లైన్ నమోదు విధానం ఎలాంటి రుసుము కోసం కాదని, మండపాల వివరాలను ముందుగానే తెలుసుకుని భద్రత, బందోబస్తు ఏర్పాట్లను సమర్థవంతంగా చేపట్టేందుకు మాత్రమే ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, తెలిపారు. నిర్వాహకులు మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా వివరాలను నమోదు చేసి సంబంధిత పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తును అందించాలని సూచించారు.

**- ప్రజా రవాణాకు ఆటంకం కలగకుండా మండపాలు**

మండపాలను ఏర్పాటు చేసే సమయంలో ప్రజా రవాణాకు, అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ కె. లక్ష్మీనారాయణ తెలిపారు. సంబంధిత శాఖల అనుమతులు పొందిన తర్వాతే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని, షార్ట్‌సర్క్యూట్‌లు, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, మండప కమిటీ సభ్యులు, బాధ్యత వహించే వ్యక్తుల పేర్లు, ఫోన్ నంబర్లను అందుబాటులో ఉంచాలని చెప్పారు. మండపాల వద్ద 24 గంటలూ వాలంటీర్లు అందుబాటులో ఉండేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**- డీజేలకు పూర్తిగా నో**

గణేష్ మండపాల్లో, శోభాయాత్రలో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు చేయరాదని సీఐ స్పష్టం చేశారు. విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ప్రార్థనా మందిరాలు, వృద్ధులు, చిన్నారులకు ఇబ్బందులు కలగకుండా పోలీసుల అనుమతితో పరిమిత శబ్దంతో చిన్న స్పీకర్లను మాత్రమే వినియోగించాలని తెలిపారు. మండపాల వద్ద భక్తి గీతాలు మాత్రమే వినిపించాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని సూచించారు.

**- మద్యం, జూదం, అసభ్యకర కార్యక్రమాలకు అవకాశం లేదు**

గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడటం, అసభ్యకర నృత్యాలు నిర్వహించడం, ఇతరుల మనోభావాలను కించపరిచే విధంగా ప్రసంగాలు, పాటలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధమని సీఐ కె. లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, ఏదైనా సందేహం ఉంటే పోలీసులను సంప్రదించాలని సూచించారు.




**- మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత**

గణేష్ మండపాలు, శోభాయాత్రల్లో మహిళలు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సీఐ తెలిపారు. మహిళలు, పిల్లలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**- శోభాయాత్రలో నిబంధనలు పాటించాలి**

విగ్రహ ప్రతిష్ఠాపన, నిమజ్జన సమయంలో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా నిర్వా హకులు పోలీసులకు సహకరిం చాలని సీఐ కె. లక్ష్మీనారాయణ కోరారు. నిమజ్జన శోభాయాత్రను నిర్ణీత సమయానికి ప్రారంభించి, నిర్దేశిత సమయంలో నిమజ్జనం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శోభాయాత్రలో ఇతరులపై రంగులు చల్లడం, కించపరిచే నినాదాలు చేయడం, టపాసులు పేల్చడం పూర్తిగా నిషేధమని తెలిపారు. మద్యం సేవించి శోభాయాత్రలో పాల్గొనరాదని స్పష్టం చేశారు. శోభాయాత్రకు ఉపయోగించే వాహనాలు మంచి కండిషన్‌లో ఉండాలని, డ్రైవర్‌కు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు ఉండాలని సూచించారు.

**- ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి**

గణేష్ మండపాల్లో పాయింట్ బుక్స్ ఏర్పాటు చేసుకోవాలని, పోలీసులు మండపాలను పర్యవేక్షించే సమయంలో నిర్వాహకులు పూర్తిగా సహకరించాలని కోరుట్ల సీఐ కె. లక్ష్మీనారాయణ తెలిపారు. పోలీసు శాఖ సూచించిన నియమ నిబంధనలను పాటిస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి, శాంతి, సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మండపాల నిర్వాహకులు పోలీసు శాఖతో సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు.

# రాయికల్‌లో జర్నలిస్టులకు ఇండ్లు మంజూరు చేయాలి

## - అర్హులైన విలేఖరులకు ఇంటి స్థలాలతో పాటు 'జర్నలిస్ట్ కాలనీ' ఏర్పాటు చేయాలి

## - రాయికల్ ప్రెస్ క్లబ్ (జాక్) నాయకుల డిమాండ్

**రాయికల్, సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండల వ్యాప్తంగా వివిధ వార్తా మాధ్యమాల్లో పనిచేస్తూ ప్రభుత్వం ప్రజలకు వారధులుగా నిలుస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించి,ఇండ్లు నిర్మించి ప్రత్యేకంగా జర్నలిస్ట్ కాలనీ ఏర్పాటు చేయాలని రాయికల్ ప్రెస్ క్లబ్ (జాక్) అధ్యక్షుడు చింతకుంట సాయికుమార్, ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య, కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్ డిమాండ్ చేశారు.రాయికల్ పట్టణంలో అనువైన స్థలాన్ని గుర్తించి జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని వారు కోరారు. ముఖ్యంగా డబుల్ బెడ్‌రూం ఇండ్ల సమీపంలో ఉన్న స్థలాన్ని పరిశీలించి, అర్హులైన విలేఖరులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని తెలిపారు.అదేవిధంగా, ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్ల సముదాయాన్ని కూడా వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. మధ్యలో నిలిచిపోయిన డబుల్ బెడ్‌రూం భవనాల నిర్మాణ పనులను ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పూర్తి చేసి, సీనియారిటీ ప్రాతిపదికన అర్హులైన జర్నలిస్టులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.వివిధ వార్తా మాధ్యమాల్లో పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, ప్రభుత్వంప్రజల మధ్య వారధులుగా సేవలందిస్తున్న జర్నలిస్టుల




సంక్షేమాన్ని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలని నాయకులు పేర్కొన్నారు.ఈ విషయంపై తహసీల్దార్ నాగార్జునను కలిసి వినతిపత్రం అందజేయగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండీ ముజఫర్, గుర్రాల వేణు, ఉపాధ్యక్షులు యాచమనేని కిరణ్ కుమార్, సింగని శ్యామ్ సుందర్,సభ్యులు ఓరుగంటి భీమరాజ్, ఇమ్మడి విజయ్,కళ్లెం శ్రీనివాస్, మాలావత్ వెంకటేష్, గంట్యాల ప్రవీణ్, మహమ్మద్ షాకీర్, కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, మామిడిపల్లి లక్ష్మణ్, గట్టుపల్లి నరేష్,దుగ్యాల రమాపతిరావు,మారుతి, ఇర్ఫాన్, కొండ కళ్యాణ్, ఉరుమాండ్ల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అరెస్టుకు నిరసన

## - రాయికల్‌లో రోడ్డుపై బైఠాయించి ఆందోళన ..

## - నాయకుల అరెస్టు

**రాయికల్, సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)**



అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు రాయికల్ మండల కేంద్రంలో నిరసన, ధర్నా నిర్వహించారు. మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వ తీరును నిరసించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్‌కుమార్, మండల, పట్టణ కో-ఆర్డినేటర్ తురగ శ్రీధర్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మహేష్‌గౌడ్, సర్పంచ్ గుమ్మడి సంతోష్, ఉపసర్పంచ్ సుధీర్‌రెడ్డి, నాయకులు మహేశ్వర్‌రావు, చింతలపెల్లి గంగారెడ్డి, జకిలేటి హరీష్‌రావు, కన్నక మహేందర్, రాజేందర్‌గౌడ్, రమాపతిరావు, మండ రమేష్, ఎనుగంటి రవి, రాజేశ్వర్‌రావు, కోలరాజు, కునుమల్ల రాజం, తిరుపతిరావు, మున్‌జాజ్, రాంప్రసాద్, తలారి రమేష్, సుతారి తిరుపతి, సాగర్, గంగారెడ్డి, గంగమల్లయ్య, సత్యనారాయణ, భుక్యలక్ష్మి, బుజ్జక్క, సోహైల్, రాజేందర్‌రెడ్డి, నవీన్, జగతిరెడ్డి, లక్ష్మణ్, చిన్నా, రవిగౌడ్, నారాయణ, శ్రీనునాయక్, వినోద్, మహేష్, అస్లాం, బట్టు రంజిత్, కంది రంజిత్, రాజు, మంగిలాల్, రంజిత్, ముజాహిత్, గంగాధర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఎదుగుదల

**రాయికల్ సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)**



రాయికల్ మండలం వడ్డెర కాలనీ గ్రామంలో సోమవారం రోజున అంగన్వాడి కేంద్రంలో మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు పౌష్టికాహారము మరియు బాలామృతము కోడిగుడ్లు గ్రామ సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిన్న పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని, పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం ఆరు నెలల నిండిన పాపకు అన్నప్రాసన చేశారు..ఈ కార్యక్రమంలో కార్యదర్శి అమీర్, యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, ఆశ వర్కర్ సుమలత, అంగన్వాడి టీచర్ బియ్యని సుజాత, కారోబార్ జలంధర్, ఆయమ్మ మక్కలలక్ష్మి, చంద్రగిరి రాజు, అంజమ్మ, దీపిక, అనురాధ, నరసవ్వ, వెంకవ్వ, పిల్లల తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన నలుగురు ఏ.ఎస్.ఐ లకు ఎస్పీ శుభాకాంక్షలు

జగిత్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో హెడ్ కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తూ ఏఎస్ఐలుగా పదోన్నతి పొందిన మల్లారెడ్డి, మునియ్య, ఎం.డి. నసీర్ ఖాన్, మహమ్మద్ ఇలియాస్ అహ్మద్‌లు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు పదోన్నతి పొందిన నలుగురు పోలీస్ సిబ్బందికి ఏఎస్ఐ హోదాకు సంబంధించిన స్టార్ చిహ్నాలను అలంకరించి, పదోన్నతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. పదోన్నతి అనేది కేవలం హోదా పెరగడం మాత్రమే కాకుండా, బాధ్యతలు కూడా మరింత పెరగడానికి సూచిక అని అన్నారు. పెరిగిన బాధ్యతలను క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో నిర్వర్తించాలని సూచించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం, గౌరవం మరింత పెరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.



# గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు

## - బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం...

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 16 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.





# గంటల్లోనే కిడ్నాప్ కేసును ఛేదించిన బీర్ పూర్ పోలీసులు!

**బీర్‌పూర్, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):**

డబ్బుల వసూళ్ల కోసం సినిమా ఫక్కీలో జరిగిన ఒక వ్యక్తి కిడ్నాప్ ఉదంతాన్ని బీర్ పూర్ పోలీసులు అత్యంత చాకచక్యంగా, కేవలం కొన్ని గంటల్లోనే ఛేదించారు. సాంకేతికత, హ్యూమన్ ఇంటెలిజెన్స్‌ను మేళవించి నిందితులను అరెస్ట్ చేయడమే కాకుండా, బాధితుడిని సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు.అసలేం జరిగిందంటే:పోలీసుల కథనం ప్రకారం... జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం రేకులపల్లి గ్రామానికి చెందిన బర్ల లక్ష్మినారాయణ అనే వ్యక్తి హనుమకొండకు చెందిన కొందరు వ్యక్తుల దగ్గర గతంలో అప్పుగా డబ్బులు తీసుకున్నాడు. అయితే ఆ డబ్బును తిరిగి చెల్లించలేదనే నెపంతో, శనివారం (సెప్టెంబర్ 5) ఉదయం 11 గంటల ప్రాంతంలో హనుమకొండకు చెందిన ఆరుగురు వ్యక్తులు రెండు కార్లలో రేకులపల్లికి వచ్చారు. లక్ష్మినారాయణను బలవంతంగా కారులో ఎక్కించుకుని హనుమకొండ వైపు అపహరించుకుపోయారు.పోలీసులను తప్పుదోవ పట్టించే యత్నం.. కానీ:బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన బీర్ పూర్ పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. పోలీసుల నిఘా నుంచి తప్పించుకునేందుకు కిడ్నాపర్లు తమ ప్రయాణ మార్గాలను (రూట్లను) మారుస్తూ పోలీసులను తీవ్రంగా తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ, పోలీసులు అధునాతన సాంకేతిక సహాయంతో వారి కదలికలను నిరంతరం ట్రాక్ చేశారు.ఈ క్రమంలోనే రాజారాంపల్లి సమీపంలో కిడ్నాపర్ల ఒక కారును పోలీసులు చాకచక్యంగా అడ్డుకున్నారు. అనంతరం లక్ష్మినారాయణ ఉన్న రెండో కారు ఆచూకీని కూడా కనిపెట్టి, శనివారం రాత్రి కల్లా బాధితుడిని సురక్షితంగా రక్షించారు. కొన్ని గంటల వ్యవధిలోనే లక్ష్మినారాయణను పోలీసులు వారి కుటుంబ సభ్యులకు అప్పగించడంతో ఆ కుటుంబం ఊపిరి పీల్చుకుంది.నిందితుల అరెస్ట్ – వస్తువుల స్వాధీనం:ఈ కిడ్నాప్ ఉదంతంపై కేసు నమోదు చేసిన పోలీసులు.. కిడ్నాప్‌కు పాల్పడిన ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి నేరానికి ఉపయోగించిన కారు, మొబైల్ ఫోన్లు మరియు ఇతర కీలక సాక్ష్యాలను స్వాధీనం చేసుకున్నారు.పోలీస్ సిబ్బందికి అభినందనల జల్లు:సమాచారం అందిన వెంటనే స్పందించి, ఎక్కడా చిన్న పొరపాటుకు తావివ్వకుండా, ప్రాణాపాయం లేకుండా కేసును ఛేధించిన జగిత్యాల రూరల్ సీఐ దామెర సుధాకర్, బీర్ పూర్ ఎస్ఐ రాజు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బందిని జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. పోలీసుల సమయస్ఫూర్తి, విధి నిర్వహణ పట్ల స్థానికులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జగిత్యాల రూరల్ లో ఘోర ప్రమాదం... చెట్టుకు ఢీకొన్న కారు

**జగిత్యాల రూరల్:**







జగిత్యాల రూరల్ మండలం కల్లెడ ప్రధాన రహదారిపై సోమవారం సాయంత్రం భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొస్తున్న స్విఫ్ట్ డిజైర్ కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ఉన్న ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని చూసిన స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ కు సమాచారం ఇచ్చారు. కారులో చిక్కుకున్న వారిని బయటకు తీసి, చికిత్స కోసం జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. గాయపడిన వారి వివరాలు, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

## - మల్లాపూర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

## - భరతమాత కూడలిలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**మల్లాపూర్, సెప్టెంబర్ 07 ప్రజాజ్యోతి:**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం మల్లాపూర్ మండల, పట్టణ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముద్దం శరత్‌గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. రైతులను మోసం చేస్తూ గత ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. రానున్న రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు.అసెంబ్లీ ఎదుట మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ భారతమాత కూడలి వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల దుస్సాహసాన్ని ఖండిస్తున్నామని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న వారిపై అణచివేత చర్యలు సరికావని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ఎన్నికల హామీల అమలుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు బండి లింగస్వామి,మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్,ముద్దం శరత్ తదితరులు మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

